నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
17.01.2026

## మున్సిపల్ పోరునూ స్వయంగా తానే

# డీల్ చేస్తున్న రేవంత్!

- ఆదిలాబాద్ నుంచి పర్యటనతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- మున్సిపల్ ఎన్నికల విశయంలోనూ సీఎం స్వయంగా వ్యూహారచన
- అభ్యర్థుల ఎంపికలో గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత
- ఏ క్షణమైనా విడుదలకు సిద్ధంగా ఉన్న ఎన్నికల షెడ్యూల్








**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకున్నారు. పంచాయతీ ఎన్ని కలు, ఉప ఎన్నికల్లో సాధించిన ఊపును కొనసాగిస్తూ, పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ హవా తగ్గలేదని నిరూపించాలని ఆయన పట్టుదలతో ఉన్నారు. షెడ్యూల్ ప్రకటించక ముందే జనంలోకి వెళ్లనున్నారు

**ఆదిలాబాద్ జిల్లా పర్యటనతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం**

ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నారు. షెడ్యూల్ ప్రకటించక ముందే జనంలోకి వెళ్లాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

**మున్సిపల్ ఎన్నికల విశయంలోనూ సీఎం స్వయంగా వ్యూహ రచన**

మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను రేవంత్ రెడ్డి పూర్తిగా తీసుకున్నారు. కష్టపడే నేతల్ని ఎంపిక చేసుకుని జిల్లాల వారీగా బాధ్య తలు ఇచ్చారు. ప్రతి ఉమ్మడి జిల్లా పర్య వేక్షణ బాధ్యతను ఒక మంత్రికి అప్పగిం చడమే కాకుండా, పట్టణాల్లో గెలుపు గుర్రాలను వెతకాలని ఆదేశించారు. వార్డు వార్డుకు తిరగాలి. విజయ బావుటా ఎగరాలి అనే నినాదంతో కింది స్థాయి కార్యకర్తలను సైతం సమాయత్తం చేస్తు న్నారు. ముఖ్యంగా పట్టణ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనను ప్రధానంగా ప్రచారం చేయాలని సూచిం చారు.

**అభ్యర్థుల ఎంపికలో గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత**

పంచాయతీ ఎన్నికల్లో చాలా చోట్ల పార్టీ ఓడిపోవడానికి పార్టీ నేతలు తమ బంధువులకు అవకాశాలు కల్పించడ మేనని విశ్లేషణలో తేల్చారు. మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి తప్పు జరగకుండా రేవంత్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికలో గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ, స్థానిక నేతలకు సీరియస్ హెచ్చరికలు కూడా జారీ చేశారు. రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన ప్రభుత్వ పనితీరుకు రెఫరెండంగా భావిస్తు న్నారు. అందుకే, తాను దావోస్ వెళ్లడానికి ముందే ప్రచార జోరును పెంచాలని భావిస్తున్నారు. ఆదిలాబాద్ నుంచి మొద లయ్యే ఈ పర్యటనలో భారీ బహిరంగ సభలు నిర్వహించి, విపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపాలిటీల్లో పాగా వేయా లని కాంగ్రెస్ కృతనిశ్చయంతో ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం సీట్లను గెలుచుకోవడమే లక్ష్యంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి టార్గెట్లు విధించారు.

**ఏ క్షణమైనా విడుదలకు సిద్ధంగా ఉన్న ఎన్నికల షెడ్యూల్**

రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు సంబంధించి వార్డుల వారీగా తుది ఓటర్ల



జాబితాను విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియపై డెడికేటెడ్ కమిషన్ నివేదికను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ జరుగుతోంది. జనవరి 20వ తేదీలోపు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి మూడో వారంలోగా పోలింగ్ ముగించి, నెలాఖరుకల్లా కొత్త పాలక మండళ్లు కొలువుదీరేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# మున్సిపల్ ఎన్నికలపై బిగ్ ట్విస్ట్!

## - కొత్త రిజర్వేషన్ నిబంధనలు విడుదల






- వార్డుల రిజర్వేషన్‌పై తెలంగాణ - ప్రభుత్వంనోటిఫికేషన్ విడుదల
- ఎస్సీఎస్టీ,బీసీ, మహిళలకు సీట్ల కేటాయింపుపై మార్గదర్శకాలు స్పష్టం
- సీఈపీసీ సర్వే-2024 డేటా ఆధారంగా బీసీ రిజర్వేషన్ లు ఫైనల్

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిగ్ అలర్ట్. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల కోసం కొత్త రిజర్వేషన్ నిబంధనలు విడుదల అయింది. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్‌పై తెలంగాణ రాష్ట్రప్రభుత్వంనోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఎస్సీఎస్టీ,బీసీ, మహిళలకు సీట్ల కేటాయింపుపై మార్గదర్శకాలు స్పష్టమయ్యాయి. మొత్తం రిజర్వేషన్లు 50% మించకూడదని మార్గదర్శకాలు విడుదల చేసింది. జనాభా ఆధారంగా ఎస్టీ,ఎస్సీ సీట్ల కేటాయింపు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్ డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు అమలు చేయడం జరిగింది. మహిళలకు మొత్తం సీట్లలో 50% రిజర్వేషన్ లు మహిళా రిజర్వేషన్ లాటరీ విధానంలో ఖరారు అయినట్లు వార్తలు వస్తున్నాయి. తాజా జనగణన డేటా ఆధారంగా సీట్ల ఖరారు చేయడం జరిగింది. సీఈపీసీ సర్వే-2024 డేటా ఆధారంగా బీసీ రిజర్వేషన్ లు ఫైనల్ చేశారు. గత ఎన్నికల్లో రిజర్వ్ అయిన వార్డులు ఈసారి మినహాయింపు అయింది.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శ

**సంగారెడ్డి,**

సంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు , జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ సిద్ధంరెడ్డి నారాయణ్ రెడ్డి గారు హైదరాబాద్ లోని ఞా×+ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకొని స్వయంగా వెళ్లి పరామర్శిం చారు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సందర్బంగా వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్స్ ను , వారి కుమారుడు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉజ్వల్ రెడ్డి గారిని అడిగి తెలుసుకున్నారు. నారాయణ రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.



## తప్పుడు ఆరోపణలు సరికాదు

**- అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు: వహీద్ తహేర్**

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 16 :**

అభివృద్ధిని ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఖేడ్ మండల అధ్యక్షులు వహీద్ తహేర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు,మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధి కోసం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కలిసి భూమిపూజ నిర్వహించారని తెలిపారు. ప్రహరీ నిర్మాణానికి ఎంపీ నిధుల కింద రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే మైనార్టీల కోరిక మేరకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని చెప్పారు.నారాయణఖేడ్ మైనార్టీలు కాంగ్రెస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి సాధించారని, అయితే టీఆర్ఎస్ పాలనలో అమాయక మైనార్టీలపై కేసులు పెట్టించిన ఘనత భూపాల్ రెడ్డిదేనని ఆయన విమర్శించారు. రాజకీయ విమర్శలు మానేసి ప్రజల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీలు మైనోద్దీన్ ఖురేషి, సుబూర్, రషీద్, అజీమ్, యూసుఫ్, నుమాన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : టీడబ్ల్యూజేఎఫ్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 16 :**



తెలంగాణలో జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్య క్షులు ఎల్గోయి ప్రభాకర్ అన్నారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటనలలో మాట్లా డుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాను అణిచివేయడా నికి పాలకులు ప్రయత్నించడం దురదృష్టకర మన్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసు కువస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేయడం ద్వారా భయ బ్రాంతులకు గురి చేయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛపై దాడిగా పేర్కొన్నారు. జర్నలి స్టులు ఎలాంటి తప్పు చేయకపోయినా పోలీసుల ద్వారా అరెస్టులు చేయడం, వేధింపులకు గురి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ అరెస్టులను ఉపసంహరించుకుని, జర్నలిస్టులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు టిడబ్ల్యూజేఎఫ్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

## ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కు అయ్యప్ప మాల మహా ప్రసాదాన్ని అందించిన డాక్టర్.డి.ఓం ప్రకాష్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 16 :**

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ కు కలిసి అయ్యప్ప మాల మహా ప్రసాదాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత డాక్టర్.డి. ఓం ప్రకాష్.ఇటీవల అయ్యప్ప మాల ధారణ వేసి అయ్యప్ప స్వామిని దర్శించుకుని అయ్యప్ప మహా ప్రసాదని ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓంప్రకాష్ మహాప్రసదాన్ని ఎంపీ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు పి. చంద్ర శేఖర్ రెడ్డి లకు కలిసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, షాపూర్ సర్పంచ్ మహాలింగ్ పాటిల్, నాయకులు రాజునాయక్, శివుకాంత్ పటేల్, ప్రశాంత్, విజయకుమార్ స్వామి, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగ వేళ ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ సంచలన నిర్ణయం

- ఈ అంశం పైన తేల్చేందుకు కాల పరిమితి విధించిన సుప్రీంకోర్టు
- ఇప్పటికే ఐదు గురు విషయంలో తీర్పు వెలువరించిన స్పీకర్
- మరో ఇద్దరు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ తీర్పు వెల్లడి

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం.ఎమ్మెల్యేల అనర్హత పైన కొంత కాలంగా విచారణ కొనసాగుతోంది. సుప్రీంకోర్టు ఇప్పటికే ఈ అంశం పైన తేల్చేందుకు కాల పరిమితి విధించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్ల పైన విచారణ చేసిన స్పీకర్ ఇప్పటికే ఐదుగురు విషయంలో తీర్పు వెలువరించారు. ఈ రోజు మరో ఇద్దరి విషయంలో స్పీకర్ తన నిర్ణయం వెలువరించారు. ఇప్పుడు ఈ తీర్పు రాజకీయంగా కీలక మలుపుగా మారనుంది.తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాదరావు మరో ఇద్దరు ఎమ్మెల్యేల అనర్హతపై తీర్పు వెల్లడిం చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదని స్పీకర్ గడ్డం ప్రసాదరావు తీర్పు చెప్పారు. బీఆర్ఎస్ నుంచి మొత్తం పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారంటూ బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. విచారణ సమయంలో సుప్రీంకోర్టు అసెంబ్లీ స్పీకర్ కు ఈ అంశం పైన నిర్ణయం వెలువరించటానికి సమయం నిర్దేశించింది. కాగా, విచారణ చేసిన స్పీకర్ ముందుగా పది మందిలో అయిదుగురు ఎమ్మెల్యేలు నోటీసులకు ఇచ్చిన సమాధానం ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు. వారు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఇక.. ఇప్పుడు మరో ఇద్దరి విషయంలోనూ తీర్పు వెల్లడించారు.మిగిలిన ఐదుగురిలో కాలే యాదయ్య పోచారంశ్రీనివాసరెడ్డిలకు సంబంధించి అనర్హత పిటీషన్ పై విచారణ తర్వాత స్పీకర్ గడ్డం ప్రసాదరావు తన నిర్ణయాన్ని ప్రకటించారు. గతంలో తీర్పు ఇచ్చిన అయిదుగురు తరహాలోనే ఈ ఇద్దరి విషయంలోనూ అదే తరహా తీర్పును స్పీకర్ వెల్లడించారు. ఈ ఇద్దరు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాలు లేవని తేల్చి చెప్పారు. కాగా మిగిలిన ముగ్గురు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ కు చెందిన కడియం శ్రీహరి తో పాటుగా సంజయ్ పైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కాగా దానం, కడియం విషయంలో మాత్రం ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఇద్దరు స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వటానికి మరింత సమయం కోరారు. ఇక ఇప్పుడు ఈ ఇద్దరి విషయంలో స్పీకర్ తన నిర్ణయం వెల్లడించటంతో మిగిలిన ముగ్గురు విషయంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# పురానాపూల్‌లో అర్ధరాత్రి

## - ఉద్రిక్తత ఇరువర్గాల ఘర్షణ పోలీసుల లాఠీఛార్జ్

- ఇరు వర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో అదుపు తప్పిన పరిస్థితి
- తోపులాట,రాళ్ల దాడిలో పలువురు పోలీసులకు సైతం గాయాలు
- ఆందోళనకారులువెనక్కితగ్గకపోవడం తో పోలీసులు లాఠీఛార్జ్
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల పికెటింగ్

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



హైదరాబాద్ పాతబస్తీలోని పురానాపూల్ ప్రాంతంలో అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిన్న రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో రెండు వర్గాల మధ్య మొదలైన స్వల్ప వివాదం కాస్త పెద్ద ఘర్షణకు దారితీసింది.ఇరు వర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో పరిస్థితి అదుపు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయితే, ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో జరిగిన తోపులాట, రాళ్ల దాడిలో పలువురు పోలీసులకు సైతం గాయాలయ్యాయి.ఈ ఘర్షణల నేపథ్యంలో అప్రమత్తమైన ఉన్నతాధికారులు పురానాపూల్ పరిసరాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా బహదూర్ పుర నుండి పురానాపూల్ వెళ్లే ప్రధాన రహదారిని పోలీసులు పూర్తిగా బ్లాక్ చేశారు. వాహనదారులను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. అలాగే కొత్తవారిని ఆ ప్రాంతంలోకి రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు.. ప్రస్తుతం అక్కడ పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ, మళ్లీ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసి నిశితంగా గమనిస్తున్నారు. స్థానికులు సంయమనం పాటించాలని, వదంతులు నమ్మవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. కాగా రెండు వర్గాల ఘర్షణకు దారి తీసిన వివాదం ఎంటనే విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- ఎమ్మెల్యేలఅనర్హతపై నిర్ణయంమీరు తీసుకుంటారా?మేమేతీసుకోవాలా? - మీకుచాలాసమయం
- ఇచ్చాం ఇకఇదే మీకుచివరి అవకాశం - రెండువారాల్లోనిర్ణయంతీసుకోవాలని ధర్మాసనం ఆదేశం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే మీకు చాలా సమయం ఇచ్చాం అని ఇక ఇదే మీకు చివరి అవకాశం అని స్పీకర్ ను ఉద్దేశించి జస్టిస్ సంజయ్ కరోల్, అగస్టిన్ జార్జ్ ల ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశం పై నిర్ణయం మీరు తీసుకుంటారా? మేమే నిర్ణయం తీసుకోవాలా? అని నిలదీసింది.బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే మీకు చాలా సమయం ఇచ్చాం అని ఇక ఇదే మీకు చివరి అవకాశం అని స్పీకర్ ను ఉద్దేశించి జస్టిస్ సంజయ్ కరోల్, అగస్టిన్ జార్జ్ ల ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై నిర్ణయం మీరు తీసుకుంటారా? మేమే నిర్ణయం తీసుకోవాలా? అని నిలదీసింది. స్పీకర్ చర్యలు తీసుకోకపోతే మేమే నిర్ణయం తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ తీసుకున్న చర్యలు ఏంటో అఫిడవిట్ ఫైల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఫిరాయింపు ఫిర్యాదులు రాగా వారిలో అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్, ప్రకాష్ గౌడ్, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యదయ్యకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. వారు పార్టీలు మారారని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన పిటిషన్‌పై విచారణ ముగిసింది. కానీ తీర్పును రిజర్వ్‌లోఉంచారు కడియం శ్రీహరి, దానం నాగేందర్ అనర్హత పిటిషన్ల విచారణ పెండింగ్ లో ఉంది.ఈ కేసు విచారణసందర్భం గా న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ఇప్పటి వరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో ఏడుగురు ఎమ్మెల్యే లకు సంబంధించిన పిటిషన్లపై తీసుకున్న చర్యలను సుప్రీంకోర్టుకు నివేదించారు. మిగతా ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా 2 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించగా అభిషేక్ సింఘ్వీ గడువు కోరారు. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేల విచారణ పూర్తి చేసేందుకు 4 వారాల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.దీంతో ఇప్పటికే స్పీకర్ కు చాలా సమయం ఇచ్చామని ఇదే చివరి అవకాశంఅని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఇప్పుడు సకాలంలో నిర్ణయం తీసుకోకుంటే కీలక పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది

# మేడారంలో తెలంగాణ కేబినెట్ భేటీ! అధికారిక ఉత్తర్వులు విడుదల

- రాష్ట్ర చరిత్రలో ఒక అరుదైన ఘట్టం ఆవిష్కృతం - రాష్ట్ర మంత్రివర్గ సమావేశం తొలిసారి
- రాజధాని బయట నిర్వహణ

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త



రాష్ట్ర చరిత్రలో ఒక అరుదైన ఘట్టం ఆవి ష్కృతం కానుంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈసారి రాజధాని హైదరాబాద్ కు దూరంగా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేడారంలో జరగనుంది.నెల 18న ఆదివారం సాయంత్రం 5 గంటలకు ములుగుజిల్లా,మేడారంలోని హరిత హోటల్ అందుకు వేదిక కానుంది. అయితే, సాధారణంగా సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశాన్ని ఈసారి గిరిజన ప్రాంతమైన మేడారంలో నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇవాళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.అయితే, ఈ సమావేశంలో ప్రధానంగా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాష్ట్ర బడ్జెట్, మున్సిపల్ ఎన్నికలు, రైతు భరోసా వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కీలక భేటీకి సంబంధించి ఇప్పటికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ప్రభుత్వ సలహాదారులకు సమాచారం కూడా అందింది. మంత్రివర్గ భేటీకి సంబంధించి ములుగు జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీకి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

# సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ లు వెంటనే చెల్లించాలి

- దత్తాత్రి తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 16 :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణఖేడ్ డివిజన్ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది సమావేశంలో పాల్గొన్న తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ బిల్లులు అన్ని ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం నెలల వారీగా విడుదల చేస్తూ కాలయాపన చేయడం సరికాదని సిపిఎస్ ఉద్యోగుల ఏరియర్స్ బిల్స్ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంతవరకు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. జనవరి నెల విడుదల చేసే 700 కోట్ల రూపాయలలో సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ విడుదల చేయాలని కోరారు. ఏరియా బిల్స్ వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు.మరియు గత సంవత్సరం సమగ్ర శిక్షా,కేజీబీవీ ఉద్యోగులు చేసిన సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చేందర్ కిరణ్ కుమార్ రంజిత్ కుమార్ మాయి కోటి మహేష్ ప్రవీణ్ జా దవ్,యోగేశ్వర్,రాజశేఖర్ అనంత పద్మనాభ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికలవార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా చేయాలి

- ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లతో నల్లగొండ జిల్లాకలెక్టర్ బి.చంద్రశేఖర్
- మహిళలు,ఎస్సీ,ఎస్టీ, బీసీలకునిబంధనల ప్రకారం అమలు

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

మున్సిపల్ ఎన్నికల వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేయాలని కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారంకలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల విషయమై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల అమలుకై జీవో ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసే సమయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లు నిబంధనల ప్రకారం, పారదర్శకంగా అమలు చేయాలన్నారు.





# రైలు ఎక్కుతుండగా ప్రమాదం

- తెగిపోయిన యువకుడి రెండు కాళ్లు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు ఓ యువకుడు జారిపడ్డాడు. దీంతో అతడి రెండుకాళు తెగిపడ్డాయి. ఈ ఘటన కామారెడ్డి రైల్వే స్టేషన్లో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మహారాష్ట్ర ఉమ్రివాసి..మహారాష్ట్ర ఉమ్రి జిల్లాకు చెందిన అనిల్ అనే యువకుడు మాచారెడ్డిలోని ఇటుక బట్టీలో పనిచేస్తున్నాడు. బుధవారం కామారెడ్డి రైల్వే స్టేషన్‌లోని రెండో నంబర్ ప్లాట్ ఫాంపై రన్నింగ్ ట్రెయిన్ ఎక్కే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో జారిపోయి పట్టాలకు, రైలుకు మధ్యలో ఇరుక్కుపోయాడు. దీంతో అతడి రెండుకాళ్లు తెగిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో అనిల్ మద్యం మత్తులో ఉన్నట్టుగా సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్టేషన్ సిబ్బంది వెంటనే అనిల్‌ను చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అనిల్ స్పృహలో లేడని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని రైల్వే పోలీసులు తెలిపారు.



# సంక్రాంతి స్పెషల్ పతంగుల పండుగలో పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ సంక్రాంతి పండుగ సందర్భంగా యువత ప్రధానంగా ఉత్సాహంతో జరుపుకునే పతంగుల ఎగురవేసి ఆనందంగా జరుపుకున్నారు. స్నేహితులంతా ఒక్క చోట చేరి ఒకరి కొకరు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ నేత, బాలూ మహేందర్, దోర్నాల రవికుమార్, కొండా అశోక్ గౌడ్, శివముదిరాజ్, వేణు,ప్రవీణ్, నరసింహ, చందు ముదిరాజ్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 15/01/2026

## షాద్ నగర్ పరిగి రోడ్ ఏమిగో వశ్రీఉవ అపర్ట్మెంట్ లో సంక్రాతి సందర్బంగా ముగ్గు వేస్తున్న మహిళ



# రుద్రంగిలో నూతనంగా నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

- 21 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజవర్గం పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించడం జరిగింది అనంతరం 21 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు ఇచ్చట మండల అధికారులు సర్పంచ్ పాలక వర్గం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం....!!

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**నవాబుపేట్ మండలం**

అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుడు సిద్దులూరి చంద్రశేఖర్ కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి స్నేహం అనే మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు.నవాబుపేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దులూరి చంద్రశేఖర్ గత వారం రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న 2008-09 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.20,000 సేకరించిన నగదును మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ.. ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటా యన్నారు. మిత్రుడు చెంద్రశేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో గోపాల్, శ్రీనివాస్, రాజశేఖర్, బాల్ రాజు, రమేష్, శ్రీనివాస్, రాజెందర్,శేఖర్, కృష్ణ,శ్రీశైలం,కాశీమ్, మల్లేశం, బుచ్చయ్య, మల్లేశం, రమేష్, పవన్ వినయ్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ కి సంక్రాంతి శుభాకాంక్షల వెల్లువ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు మారేళ్ల శ్రీనివాస్ బృందం, తదితరులు పాల్గొన్నారు. అలాగే అభిమానులు తండోప తండాలు గా వెల్లువల ఎమ్మెల్యే గాంధీ ఇంటి వద్ద కు చేరి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సంక్రాతి అంటే తెలుగు ప్రజల పెద్ద పండుగ అని వరుసగా నాలుగు రోజుల పాటు ఈ పండుగని జరుపుతారు అని. సంక్రాంతి రోజులలో పిండివంటలని తయారు చేయడం ఆనవాయితీ అని సంక్రాంతి రాక ముందే అనేక రకాల పిండి వంటలని తయారు చేస్తారు అని అలానే కొత్త బట్టలు ధరించి ఈ పండుగను ఘనంగా చేస్తారు అని పండుగ అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియజేసారు.అలానే చాలా మంది పితృదేవతలకు తర్పణాలు వదులుతారు అని అలానే సంక్రాంతి అంటే గంగిరెద్దుల విన్యాసాలు, చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు ఆ ఎద్దులు నాట్యం చేస్తాయి అని ఇది కూడా కేవలం సంక్రాంతి నాడే చూడగలిగే దృశ్యం. ఇక మరో ప్రత్యేకం ఏమిటంటే హరిదాసులు. గొబ్బిళ్ళతో ఇంటి ముందరి వాకిలి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్ కృష్ణుడే హరిదాసు రూపంలో



వస్తాడని సంకేతం అని ఆధ్యాత్మిక గీతాలని పాడుతూ గజ్జెలతో నాట్యం చేస్తున్నప్పుడు చూస్తే ఎంతో రమణీయంగా ఉంటుంది అని పెద్దలు కూడా పిల్లల తో కలిసి గాలిపటాలని ఎగురవేస్తారు అని ఇవన్నీ చూస్తే చూడ ముచ్చటగా ఉంటుంది అని గాంధీ తెలియజేసారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా సంక్రాంతి పండుగలో పతంగులు ఎగురవేసిన నగరవాసులు

- సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దిశా కమిటీ మెంబర్, బిజెపి సీనియర్ నాయకురాలు కే.సుజాత..

**పటాన్ చేరు నీలగిరి వార్త**

సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకురాలు దిశా కమిటీ మెంబర్ కే సుజాత తో బీజేపీ భూత్ సభ్యులు చిట్ల కుందన్ అద్వర్యంలో ఘనంగా సంబరాలలో పాల్గొన్నారు, మన ఊరి మన సంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకోవాలని, సంక్రాంతి సంబరాలు 3-5 రోజుల పాటు జరిగే కుటుంబాల మధ్య అనుబంధానికి ప్రేమతో కలిసి మెలిసి జర్పుకునే పండుగ. ఈ సంబరాలు సంక్రాంతి అందరికీ మంచి శుభ ప్రదం కావాలి, ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.పటాన్ చేరు, గౌతమ్ నగర్ లో యువకులతో కలిసి పతంగులను ఎగురవేసిన ముఖ్య అతిథిగా దిశా కమిటీ మెంబర్ , బిజెపి సీనియర్ నాయకులూ కే సుజాత తో కలిసి కాలనీవాసులతో పాల్గొని పతంగులని ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు యువకులతో కలిసి సంక్రాంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు ప్రతి ఒక్కరూ సంతోషంగా కులాలకి మతాలకు అతీతంగా సంక్రాంతిని జరుపుకోవాలని వారు కోరారు అదే విధంగా ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..దిశా కమిటీ మెంబర్ కే సుజాత మాట్లాడుతూ బిజీ బిజీ అయిపోయిన మన జీవితాలలో సంవత్సరం లో ఒకసారి 3-5 రోజులు ఇంకా వారం పొడువునా అందరితో కలిసి మెలిసి సంబరాల సంక్రాంతి ఉత్సవాలలో పలుగొనలని దేశ విదేశాల నుండి తమ తమ సొంత గూటికి, ఊరికి ప్రయాణం కడుతారు..మన ఊరి



మన సంప్రదాయ పద్ధతిలో పండుగ జర్పుకునే సంక్రాంతి సంబరాలు 4-5 రోజుల పాటు జరిగే కుటుంబాల మధ్య అనుబంధానికి, ప్రేమతో కలిసి మెలిసి జర్పుకునే పండుగ. మన సొంత ఊరికి ఆహ్వానం పలికి పల్లె వాతావరణం పచ్చ తోరణం, పచ్చని పొలాలు దారి పొడువునా సెలయేర్లు పలకరింపులు.. నోరు ఊరించే వంటకాలు..కొల్ల పద్యాలు, కోడే ఎద్దుల జాతర..ఆకాశంలో రంగు రంగుల గాలిపటాలు.. పడుచు పిల్లలు సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు..చిన్న, పెద్ద, పెద్దలు సైతం చలిని ఆస్వాదిస్తూ..ఈ సంబరాలు సంక్రాంతి అందరికీ మంచి శుభ ప్రదం అవుతుంది అని ఈ సందర్భంగా అందరూ శుభాకాంక్షలు ఒకరికి ఒకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# పాత కార్మిక చట్టాలను, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

- రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

పేద మధ్యతరగతి ప్రజల ఉపాధిని కొల్లగొట్టి దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడు దారి శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను రూపొందిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర నాయకులు వి.తుకారం నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను మానకపోతే ఉద్యమాలు ఉదృతం అవుతాయని కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ప్లే కార్డులతో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమం కు ముడి మార్టిన్ అధ్యక్షత వహిం చారు. వి తుకారాం నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి శ్రామికుల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యుత్తు విత్తన చట్టాల పేరుతో ప్రైవేటు కంపెనీలకు దాసోహం అయిందని ఈ క్రమంలో రైతులకు తీవ్రమైన హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి ఆచరణలో విదేశీ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కట్టబెడుతూ నియంతృత్వ విధానాలకు చట్టాలకు పాల్పడుతున్నదని




ఈ విధానాలను మానుకోకపోతే బిజెపి మోడీ ప్రభుత్వం తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని నూతన విత్తన చట్టాన్ని సవరించాలని కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘ రాష్ట్రనాయకులు వి తుకారం నాయక్, ముడి మార్టిన్ వామపక్ష నాయకులు సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, కె విఠల్, ఎస్ కుమార్, మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యం మరియు క్రమశిక్షణ క్రీడాలతోనే సాధ్యం

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- ముగిసిన ఎంపియల్ ప్రీమియర్ లీగ్ సీజన్-10
- క్రీడాకారులకు బహుమతులు అందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**
**16/01/2026**

క్రీడలు శరీరాన్ని దృఢంగా ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయని అనేక జబ్బులను దూరం చేస్తాయని, క్రీడాకారులలో క్రమశిక్షణ నైతిక విలువలను పెంపొందించడానికి దోహద పడతాయని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎంపియల్ లీగ్ సీజన్ 10 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.విన్నర్ గా మొదల్లగుడ టీం మరియు రన్నర్ గా మజీద్ మామిడిపల్లి టీంలు నిలిచాయి.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ మోత్కూరి హనుమంత్ రెడ్డి,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మామిడిపల్లి మాజీ సర్పంచ్ కవితశ్రీనివాస్,వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,సత్య సత్యనారాయణ,వెంకటేశ్వర్ రెడ్డి సంగయ్య



గౌడ్,వార్డు మెంబెర్స్ సమీరాఆశ్రప్, ప్రభు,ఆలూరి శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్, ఉషామహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, అనిత అశోక్,మమత కిరణ్ గౌడ్,మరియు గ్రామ పెద్దలు,ఆర్గనైసర్స్,యువ నాయ కులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్టీవీ జర్నలిస్టులకు నాంపల్లికోర్టులో బెయిల్ మంజూరు

- మహిళాఐఏఎస్అధికారులుమంత్రులపై అభ్యంతరకర వార్తాకథనాల కేసు
- జర్నలిస్ట్ లను పాస్‌పోర్టులను సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ
- ఈ కేసుతో మాకు ఎలాంటి సంబంధం లేదు దొంతు రమేష్
- జర్నలిస్టులను చేయనితప్పుకు అరెస్టు తోమానసికక్షోభకి గురి చేశారు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)




మహిళా ఐఏఎస్అధికారులు మంత్రులపై అభ్యంతరకర వార్త కథనాల కేసులో అరెస్టయిన ఎన్టీవీ జర్నలిస్టులకు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీనియర్ జర్నలిస్టులు దొంతు రమేష్,సుధీర్ లకు బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం వారిని పాస్‌పోర్టులను సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రూ. 20 వేల నగదు, రెండు పూచీకత్తులతో నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.హైదరాబాద్ విడిచి వెళ్లవద్దని ఆదేశించింది. పోలీసులు ఈ కేసులో బాధితులుగా పేర్కొంటున్న వారిలో ఎవ్వరూ ముందుకు వచ్చి స్టేట్మెంట్ నమోదు చేయలేదని కోర్టుకు వివరించారు. బాధితుల పేర్లు లేదా వారి స్టేట్మెంట్లు సమర్పించాలని కోర్టు ఆదేశించగా స్టేట్మెంట్ ఇవ్వడానికి బాధితులు ఆసక్తి చూపలేదని ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలిపింది.దీంతో సీసీఎస్ పోలీసుల వాదనను తప్పుబట్టిన న్యాయస్థానం బాధిత జర్నలిస్టులకు బెయిల్ మంజూరు చేసింది.దొంతు రమేష్,సుధీర్‌లపై బీఎన్ఎస్ సెక్షన్స్ 75, 78, 79, 351(1), 352, 61(2), 238.. ఐటీ యాక్ట్‌లోని 67 సెక్షన్.. ది ఇండీసెంట్ రిప్రెజెంటేషన్ ఆఫ్ వుమెన్ యాక్ట్ 1986లోని సెక్షన్స్ 3&4 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

**ఈ కేసుతో మాకు ఎలాంటి సంబంధం లేదు దొంతు రమేష్**

మహిళా ఐఏఎస్ అధికారులు మంత్రులపై అభ్యంతరకర వార్త కథనాల కేసులో న్యాయం గెలిచిందని మాకు కోర్టు బెయిల్ మంజూరు చేసిందని జర్నలిస్టు దొంతు రమేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి యూట్యూబ్ జర్నలిస్టులను అరెస్టు చేశారేమో కానీ ఇప్పటివరకు ఎప్పుడు వర్కింగ్ జర్నలిస్టులను అరెస్టు చేయలేదు అని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులను చేయని తప్పుకు అరెస్టు చేసి మానసిక శోభకి గురి చేశారని రమేష్ ఆరోపించారు. మా మీద సిట్ వేశారు.. ఇది ఏమైనా అంతర్జాతీయ నేరమా లేక ఉగ్రవాద కోణమా ?మా మీద సెక్షన్లు ఎందుకు పెడుతున్నారు ఎప్పుడు పెడుతున్నారో కూడా మాకు తెలియదు అని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.అటు జర్నలిస్టులు సుధీర్ కూడా మాకు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేనప్పటికీ పోలీసులు మా మీద అక్రమంగా, అన్యాయంగా కేసు పెట్టి వేధించారని వాపోయారు. పోలీసులు ముందే ప్రీ ప్లాన్ గా ఒక స్క్రిప్ట్ రాసుకొని దాని ప్రకారమే మమ్మల్ని విచారణలో ప్రశ్నలు అడిగారు అని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఎక్కడా కూడా మేము వార్త ప్రసారాలు చేయలేదు అన్నారు.యాంకర్ దేవి విడుదల చేసిన వీడియోలో పోలీసులు విచారణలో తనను ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. పై నుంచి వచ్చిన వార్తనే నేను చదివానని, వృత్తి ధర్మం పాటించడమే నేను చేసిన తప్పా? అని ప్రశ్నించారు. యాజమాన్యం క్షమాపణలు చెప్పినా నన్ను పోలీసులు చాలా ఇబ్బంది పెట్టారు అని, మా ఇంటికొచ్చి నా భర్తతో మాట్లాడి వాళ్లని కూడా ఇబ్బంది పెట్టారు అని, మూడు గంటల పాటు మెంటల్ టార్చర్ చేస్తూ ప్రశ్నలు అడిగినా..నేను సమాధానం ఇచ్చాను అని యాంకర్ దేవి స్పష్టం చేశారు

# ఆదిలాబాద్ జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం

- నిర్మల్ జిల్లాలో పర్యటనలో - తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం.
- ఈ జిల్లాకు ఘనమైన పోరాట చరిత్ర ఉంది.
- బీఆర్ఎస్ పార్టీ నేతల నిర్వాకం వల్లే ఈ పరిస్థితి :
- పనిచేసే వారిని మాత్రమే మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నుకోండి:
- సన్నబియ్యం రూ .500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.
- తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా!ఎక్కడికైనా వెళ్తా!
- దేశంలోనే తెలంగాణను నెంబర్ స్టేట్‌గా నిలుపుతాం!



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.

**ఆదిలాబాద్ జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం.**

ఆదిలాబాద్ జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. ఈ జిల్లాకు ఘనమైన పోరాట చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్ర పాలకులతో పాటు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ ఆదిలాబాద్ జిల్లా అన్యాయానికి గురైంది. బీఆర్ఎస్ నేతలు పట్టించుకుని ఉంటే చనాకా-కొరాటా ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేది. తాము పక్కా ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి ముందుకు వెళ్తున్నాము. ఉమ్మడి ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ ఇచ్చే బాధ్యత నాది. ఎవరూ అడ్డుపడకుండా పార్టీలకు అతీతంగా సహకరించండి. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను కూడా నిర్మల్ జిల్లాలో ఏర్పాటు చేస్తాం. స్టేడియం, కొత్త కలెక్టరేట్‌తో పాటు ఇక్కడి నేతలు కోరినవన్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. అసెంబ్లీలో ఆదిలాబాద్ నేతలతో పత్యేకంగా సమావేశం జరిపి బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేస్తాం.బడ్జెట్ సమావేశాలలోపే తుమ్మడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టు ప్రణాళికలు సిద్ధం చేస్తాం. ఆదిలాబాద్‌లో ప్రతీ ఎకరాకు నీరందిస్తాం. ఎర్రబస్సు రావడమే కష్టంగా ఉండే ఈ ప్రాంతానికి ఎయిర్‌పోర్టు తీసుకొస్తాం. దానికి స్వయంగా ప్రధాని మోడీ చేత ప్రాంభింపచేస్తాం. అతిపెద్ద పారిశ్రామిక వాడను కూడా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు చేద్దాం.. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత అందరం కలిసి అభివృద్ధికి కృషి చేద్దాం. పదే పదే ప్రధాని మోడీని కలుస్తున్నా.. రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చేందుకు చేయాల్సిన ప్రయత్నాలు అన్నీ చేస్తున్నాను. ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎక్కడికైనా వెళ్తా. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏనాడూ పాకులాడలేదు. అడగకపోతే అమ్మ కూడా పెట్టదు అంటారు.. అందుకే ప్రతీసారి వెళ్లి పరిస్థితిని మోడీకి వివరించి అభివృద్ధికి సహకరించండి అని మోడీని కోరుతున్నాను.

**బీఆర్ఎస్ పార్టీ నేతల నిర్వాకం వల్లే ఈ పరిస్థితి**

పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు చేసిన నిర్లక్ష్యం వల్లే ఇవాళ పరిస్థితి ఇలా తయారయింది. అప్పు చేసి రాష్ట్రాన్ని నిలువునా ముంచారు. వాళ్లు చేసిన గందరగోళం అంతా ఇంతా కదు. ఒక్కొక్క చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం. ఇందిరమ్మ చీరలు ఇచ్చాం. ఆర్టీసీల్లో ఉచిత బస్సుసౌకర్యం కల్పించాం.

**సన్నబియ్యం రూ .500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.**

సన్నబియ్యం ఇస్తున్నాం. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. సన్నవడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలు ఇచ్చాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులను చేశాం. ఒక్కొక్కటి అమలు చేస్తూ అందరినీ కాపాడుకుంటూ వెళ్తున్నాం. మన పౌరుషానికి ప్రతీకలైన సమ్మక్క-సారలమ్మ ఆలయాలను అద్భుతంగా నిర్మిస్తున్నాం. రేపు జాతర ప్రారంభానికి ముందే ప్రజలకు అందుబాటులోకి రాబోతోంది. మేడారం జాతరకు కూడా మా అక్కలు, అమ్మలు ఉచితంగా బస్సులో వెళ్లి దర్శించుకుని రావచ్చు.

**పనిచేసే వారిని మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నుకోండి:**

ప్రపంచమంతా హైదరాబాద్‌కు వైపు చూసేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తుంటే.. కాళ్లలో కట్టెలు పెడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మాపైనే ఆరోపణలు చేస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు వారికి రాజకీయ సమాధి కట్టడం ఖాయం. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న కేసీఆర్.. అభివృద్ధికి సలహాలు ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రజలంతా ఫామ్‌హౌజ్‌లో ఉండి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కేసీఆర్ గురించి ఆలోచించాలి.

**దేశంలోనే తెలంగాణను నెంబర్ స్టేట్‌గా నిలుపుతాం**

దేశంలోనే తెలంగాణను నెంబర్ స్టేట్‌గా నిలుపుతాం. మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి చేసేవారికి ఓటు వేయండి. ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేసేవారికి ఆ ప్రాంతానికే ఉపయోగం జరుగుతుంది. డబ్బులకు ఆశపడి ఓటు వేస్తే ఆ తర్వాత ఐదేళ్లు బాధపడాల్సి ఉంటుంది. ఓడిపోయిన వారి గురించి ఎక్కువ మాట్లొద్దని నిర్ణయించుకున్నాను. ఒక్క వేటుకే ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యిండు. మైక్ టైసన్‌లా మనం పంచ్ ఇస్తే కథ ముగిసింది. అందుకే ఇక వారి గురించి మాట్లాడొద్దని ఫిక్స్ అయ్యా. 2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది' అని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణా నదిలో కొడుకు మృతి, తండ్రి పరిస్థితి విషమం

## - తాండూరులో విషాదం

**తాండూరు, జనవరి16 నీలగిరి వార్త:**

విహారయాత్రకు వెళ్లిన ఓ కుటుంబం లో విషాదం నిండింది. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో జూరాల డ్యామ్ కు విహారయాత్రకు వెళ్లిన తండ్రి కొడుకులు కృష్ణా నదిలో ప్రమాద వాశ్యత్తు మునిగి పోయారు. కొడుకు మృతి, తండ్రి పరిస్థితి విషమం మారింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు పట్టణానికి చెందిన మహేష్ సిదార్థ కాలేజ్లో కామర్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య బెన్నూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగ సెలవులు రావడంతో నారాయణపేట జిల్లా మక్తల్‌లోని తమ బంధువుల ఇంటికి వెళ్లారు. శుక్రవారం సాయంత్రం అందరూ కలిసి జూరాల ప్రాజెక్టును చూసేందుకు బయలుదేరారు. అక్కడ ప్రమాదవశాత్తు మహేష్, ఆయన కుమారుడు గౌరీ ప్రీతమ్ నదిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు వెంటనే వారిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. అయితే, అప్పటికే తాండూరు చైతన్య పాఠశాలలో 7వతరగతి చదువుతున్న విద్యార్థి గౌరీ ప్రీతమ్ మృతి చెందాడు. తండ్రి మహేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ని వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.కళ్లముందే కొడుకు విగతజీవిగా పడి ఉండటం, భర్త పరిస్థితి విషమంగా ఉండటంతో ఆ తల్లి పెడుతున్న రోదనలు అక్కడున్న వారిని కలచివేషాయి. పండుగ వేళ బంధువుల ఇంట్లో సంతోషంగా సందడి నెలకొనాల్సిన సమయంలో ఈ ప్రమాదం జరగడంతో తాండూరులోనూ, బంధువుల ఊరిలోనూ విషాద ఛాయలు అలముకున్నాయి. విహారయాత్రకు వెళ్లి మృతి చెందడంతో జిర్ణించుకోలేకపోతున్నారు.



# దేవరకొండ మున్సిపాలిటీ వార్డుల వారీగా ఫోటో కూడిన జాబితా విడుదల

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ ల లోని పోలింగ్ బూత్ ల వారిగా ఫోటో తో కూడిన తుది జాబితా విడుదల పురపాలక సంఘ కార్యాలయం లో ప్రకటించిన మేనేజర్ అర్చన. ఇట్టి జాబితా మున్సిపల్ కార్యాలయం , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయం కలెక్టరేట్ లో జాబితా అందుబాటులో ఉంచడం జరిగింది. మునిసిపల్ టి. పి. ఓ శ్రీధర్, టి. పి.బి. ఓ. కె. వర్షిత, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, వార్డు ఆఫీసర్స్ ఆనంద్, ఝాన్సీ సిస్టమ్ అసిస్టెంట్ రామాకాంత్ పాల్గొన్నారు.




# బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లాప్రధాన కార్యదర్శిగా తోకల సైదులు ముదిరాజ్

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16**



మునగాల: మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన తోకల సైదులు ముదిరాజ్‌ను తెలంగాణరాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమించినట్లు సంఘరాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, తెలిపారు. ఈసందర్భంగా నరేందర్ గౌడ్ తోకల సైదులుకు నియామక పత్రాన్ని అందజేశారు. తోకల సైదులు మాట్లాడుతూ, జిల్లా బీసీ సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ గౌడ్‌కు, అలాగే ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు

## - పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు ఇచట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆలయ ఈఓ రమాదేవి ఆలయ అధికారులు సూపర్డెంట్ శ్రీనివాస్ శ్రీకాంత్ అశోక్ పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మర్రి చెట్టు తండాలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

దేవరకొండ నీలగిరి వార్త

మహిళలలో ఉన్న సృజనాత్మకత శక్తిని బయటకి తీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడంతోపాటుసంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు పండుగ పర్వదినాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మర్రిచెట్టు తండా లో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనగా మహిళలకు ప్రధమ ద్వితీయ ద్వితీయ కన్సిలేషన్ పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా తండాలో సంక్రాంతి పండగ సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ముగ్గులు వేయడం ఒక కళ

## - తాటి కోలు గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు

దేవరకొండ నీలగిరి వార్త

పండగల తోనే సనాతన ధర్మం సంస్కృతి సాంప్రదాయాలు ముడిపడి ఉన్నాయని మహిళలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తాటి కోల్ సర్పంచ్ చామల విజయ్ అన్నారు. గ్రామాల్లో గురువారం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో చిన్న పెద్ద కలిసి 53 మంది మహిళలు పాల్గొనగా విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ పాల్గొన్న వారందరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ మహిళలకు అత్యంత ప్రత్యేకమైన పండుగని ఆడపడుచులంతా తమ తమ ఇళ్లల్లో వద్ద ముగ్గులను వేస్తూ ఇంద్రధనస్సును మరిపిస్తారని తెలిపారు. సనాతన ధర్మం సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ ముగ్గుల ద్వారా మేధస్సుతో మెదడుకు పని కల్పించే ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చమల విజయ్ గౌడ్, ఉప సర్పంచ్ మారుపాకుల సురేష్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్,



తిమ్మాపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, దేవరకొండ పట్టణ20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, రామలు గౌడ్ , శివ ,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వారసత్వ సంపద పోటీలలో దేవరకొండ ఖిల్లా దుర్గం కు అవార్డ్

## - పోటీలలో పాల్గొనింపచేసిన చరిత్రకారుడు యూనిస్ ఫర్హాన్

దేవరకొండ నీలగిరి వార్త

100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ" పోటీల్లో యూనస్ ఫర్హాన్‌కు పర్యాటక శాఖ అవార్డు ప్రదానంహైదరాబాద్: తెలంగాణ పర్యాటక శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ - క్యాప్చర్ ది అన్‌సీన్" (కనిపించని వాటిని సంగ్రహించండి - తక్కువగా తెలిసిన వ్యత్యాసాలను కనుగొనండి) పోటీలలో దేవరకొండకు చెందిన పరిశోధకులు యూనస్ ఫర్హాన్ విజయం సాధించారు.

**అవార్డు ప్రదానం:**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన అంతర్జాతీయ కైట్ & స్వీట్ ఫెస్టివల్ వేదికగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ టీజీ టీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ వల్లూరు క్రాంతి, ఐఏఎస్ కు విన్నింగ్ ప్రైజ్ లెటర్ (అవార్డు జ్ఞాపిక )అందజేసి సత్కరించారు.

**పోటీ నేపథ్యం మరియు విభాగం:**

రాష్ట్రంలోని పది విభిన్న థీమ్స్ ఆధారంగా ఈ పోటీ నిర్వహించబడింది:హెరిటేజ్ (వారసత్వ సంపద) - శివిజేత విభాగంరినేచర్, వైల్డ్‌లైఫ్, ఆర్ట్ & కల్చర్, వాటర్ బాడీస్, క్యూలినరీ, ఫార్మ్ & రూరల్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్ మరియు అడ్వెంచర్.

**దేవరకొండ కోట డాక్యుమెంటేషన్:**

యూనస్ ఫర్హాన్ తన పరిశోధనలో భాగంగా దేవరకొండ కోటను ఎంచుకుని, దానికి సంబంధించిన 3 అద్భుతమైన ఫోటోలు, 60 సెకన్ల వీడియో మరియు పర్యాటకులకు ఉపయోగపడేలా దూరం,




రవాణా, బడ్జెట్ మరియు భద్రతతో కూడిన 100 పదాల వివరణను సమర్పించారు. ఆయన చూపిన ప్రతిభకు గాను హెరిటేజ్ కేటగిరీలో ప్రైజ్ లభించింది.

**దేవరకొండ ప్రజలకు అంకితం:**

ఈ సందర్భంగా యూనస్ ఫర్హాన్ మాట్లాడుతూ.. ఈ గౌరవాన్ని తన సొంత ప్రాంతమైన దేవరకొండ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే దేవరకొండ కోట ప్రాంతంలో మరింత పర్యాటక అభివృద్ధి జరుగుతుందని, ఈ గుర్తింపు ద్వారా పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోయిన బంగారు రింగు వెతికి అందించిన దేవరకొండ మున్సిపల్ ఆటో డ్రైవర్ జహంగీర్

## - ఆటో డ్రైవర్ ను అభినందించిన గుద్దేటి నిర్మల లింగయ్య
## - జాంగిర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని శివాజీ నగర్ కు చెందిన గుద్దేటి నిర్మల లింగయ్య శుక్రవారం ఉదయం ఆరు గంటలకు ఇల్లు ఊడ్చి చెత్తను బకెట్లో వేస్తూ ఉండగా చేతి ఉంగరం చెత్త తో పాటు పడిపోయింది . చెత్తను ట్రాక్టర్లో వేసి తన పనులను నిమగ్నమయింది . తర్వాత చూసుకుంటే చేతి ఉంగరం చెత్త కుళ్ళు తో పోయిందని గ్రహించిన ఆమె అక్కడే శుభ్రం చేస్తున్న మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సమాచారం చేరవేయడంతో వెంటనే శివాజీ నగర్ చెత్త సేకరించే ఆటో డ్రైవర్ అయినటువంటి జహంగీర్ కు ఫోన్ ద్వారా సమాచారాన్ని తెలిపింది. ఆటో డ్రైవర్ జాంగిర్ తాను వస్తున్నానని తెలిపి ఇంటి వద్దకు వచ్చి ట్రాక్టర్ ఎక్కడ ఉందని తెలుసుకొని నిర్మల లింగయ్యలను తీసుకొని డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లి చెత్త ను మైదాన ప్రాంతంలో డంపింగ్ చేసి అర తులం గల బంగారం ఉంగరాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధితులు జాంగిర్ను అభినందించారు .తాను పోగొట్టుకున్న ఉంగరాన్ని వెతికి ఇవ్వడం పట్ల మున్సిపల్ ఆటో డ్రైవర్ను అభినందించారు.



# నరసింహపురంఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన

## - "ముగ్గుల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ"
## - తెలంగాణరాష్ట్ర, సాంస్కృతి, సాంప్రదాయాలకు,ప్రతీక సంక్రాంతి పండుగ" సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ
## - "బహుమతులు అందజేస్తున్న గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

జనవరి 16

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలో బుధవారం, ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండగ సంద ర్భంగా గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను గ్రామసర్పంచి వేమూరి సత్యనారాయణ ప్రారంభించి. మాట్లాడారు. ఈసందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ, సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం సంతోష దాయకమని.అలాగే సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీతి అని.అలాగే పల్లెలలో మహిళలు. రంగురం గుల. ముగ్గులతో ఇంటి ముందువాకిట్లో,వేయడం ఆనవాయితీ అని.అలాగే రైతులకు పండించిన పంట.ఇంటికి చేరి ఆనందంగా ఉండటం ఇలాంటి సమయంలో.ఈపండుగ రావడం విశేషమని పెద్ద ఎత్తున రైతులు మహిళలు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు వ్యాపార ఉద్యోగంలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఈ సంక్రాంతి పండుగకు తమ సొంతగ్రామాలకుచేరుకొని.పెద్ద ఎత్తున పండుగ జరుపుకోవడం విశేషమని. అలా ంటి సమయంలో. మహిళలను ఉత్సాహ పరిచేందుకు ఇలాంటి పోటీలను ఏర్పాటు చేసి వారికి బహుమతులను ప్రధానం చేయడం అభినందనీయమని. అన్నారు. ఈసందర్భంగా గెలిచిన వారికి. ప్రధమ, ద్వితీయ,తృతీయ, బహుమతులను. అంద చేసి. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళ కు.కన్సోలేషన్ బహుమతు లను అందజేశారు, ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రేవూరి కళ్యాణి,వీరబోయిన నరేష్, బహుమతులు దాతలు.రేవూరి కళ్యాణి బాబు. కిన్నెర యమున నాగరాజు





కిన్నెర రమాదేవి వెంకటేష్,నిర్వాహకులు కిన్నెర మనోజ్,కిన్నెర హరీష్,కిన్నెర మహేష్, కిన్నెర శీను, మిర్యాల వెంకీ,కిన్నెర జనార్ధన్, గ్రామపెద్దలు.వీరబోయిన వీర స్వామి, వినోద్,నాగరాజు,లింగయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# యాపలపాయ తాండ మౌలిక సదుపాయలకు కల్పనకు కృషి చేస్తా సర్పంచ్ నీల మకట్లాల్

## - దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో విద్యుత్తు హైమాక్స్ లైట్లు - యాపలపాయ తండాలో హైమాక్స్ లైట్స్ ని ప్రారంభించిన - సర్పంచ్ నీలమాకట్లాల్

చందంపేట మండలం యాపలపాయ తండాలో ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మంజూరైన హైమాక్స్ లైట్స్ ని శుక్రవారం ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు స్థానిక సర్పంచ్ కేతావత్ నీల మాకట్లాల్ స్థానిక ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ నీల మకట్లాల్ మాట్లాడుతూ తనకు తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ అనితశివాజీ, వార్డ్ మెంబర్స్ కేతావత్ సుభాష్, కేతావత్ లక్ష్మికాలు నాయక్, కేతావత్ లాల్సింగ్ మరియు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్, గ్రామ పెద్దమనుషులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# విజయరాఘవపురం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## - సంక్రాంతి వేడుకలకు హాజరైన బహుజన మేధావి ప్రముఖ సినీగేయరచయిత శ్రీ మాస్టర్ జి
## - మాస్టర్ జీ.ని సన్మానించిన విజయరాఘవపురం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

జనవరి 16

మునగాల:మండలపరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో,అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో, గతమూడు దశాబ్దాల క్రితం స్థాపిం చబడిన ఈసంఘం తన స్థాపకుల ఆశయాలను,ఆలోచనా విధానాన్ని నేటికీ ఉనికిపుచ్చుకుంటూ వారి వారసత్వాన్ని నిత్యం కొనసాగిస్తూ విజయ రాఘవపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంఘానికి బీజాలు వేసిన అంబేద్కర్ యువజన సంఘం ఫౌండర్స్ కీర్తిశేషులు కత్తి లింగన్న, వంగాల పిచ్చయ్య, మాజీసర్పంచ్ సోమపంగు సైదులు, రెమిడాలనరసన్న, కీర్తిశేషులు సోమపంగు లింగయ్య, కీర్తిశేషులు సోమపంగు వెంకటేశ్వర్లు,వంటి మహనీయులు నాటిన ఆశయ విత్తనాలను నేటి తరం నిరంతరం ముందుకు తీసుకెళ్తూ వారి ఆలోచనలను జీవన విధానంగా కొనసాగిస్తోంది.గత 30 సంవత్సరాలుగా బహుజన సమాజంలో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా, జ్ఞానం వైపు అడుగులు వేయాలనే సంకల్పంతో యువకులు, మహిళలు అందరూ కలిసికట్టుగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తూ సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నారు.ఈకార్యక్రమం అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు కత్తి శ్రీను అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగా ప్రముఖ బహుజన మేధావి, సినీగేయ రచయిత శ్రీ మాస్టర్ జి,మరో ముఖ్య అతిథిగా మచ్చ దేవేందర్, (బహుజన భాగ్యకారులు) హాజరై కార్యక్రమానికి విశేషమైన శోభను చేకూర్చారు. అదేవిధంగా ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు



డాక్టర్ సోమపంగు రమేష్, (అసోసియేట్ ప్రొఫెసర్) పాల్గొని తమవిలువైన సందేశాలతో కార్యక్రమాన్ని మరింత సార్థకంగా మలిచారు.ఈసంక్రాంతి సంబరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కాలనీ మరియు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అని అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుంకరి పిచ్చయ్య, ఉపసర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, బహుజన స్టూడెంటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న, ఎంఎస్పి జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,అంబేద్కర్ యువజనసంఘం గౌరవ అధ్యక్షులు రేమిడాల లింగయ్య, దుర్గాప్రసాద్, కత్తి రాజు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల ఉద్యోగులు పౌరులను ప్రభావితం చేయాలి

- ప్రసన్న కుమార్, డిఎస్పీ
- సూర్యాపేట సబ్ డివిజన్.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత మహోత్సవాలు, పోలీసు అధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు సూర్యపేట పట్టణ మున్సిపల్ కార్యాలయం నందు సూర్యాపేట పట్టణ, సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో రోడ్డు భద్రత, అరైవ్ ఎలైవ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని, రోడ్డు ప్రమాదాలను రోడ్డు ప్రమాదం మరణాలను తగ్గించడంలో ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల సామాన్య ప్రజలను పౌరులను యువతను ప్రభుత్వ ఉద్యోగులు ప్రభావితం చేయాలని కోరారు. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉన్నదని అన్నారు. ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హై స్పీడ్ తో వాహనాలు నడపరాదని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని సూచించారు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమాల పట్ల ఉద్యమంలా అవగాహన కార్యక్రమాలు, ఉద్యోగులు, పౌరులు దీనిలో భాగస్వామ్యం కావాలని కోరారు. రోడ్డు భద్రత పట్ల నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాద రహితంగా



వాహనాలు నడుపుతామని కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ లక్ష్మణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, టౌన్ ఎస్ఐ లు మహేంద్ర నాథ్, శివ తేజ, ఐలయ్య, ఏఎంవిఐ విక్రమ్, ఏ ఎం వి ఐ సంపత్ పాల్గొన్నారు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు ప్రయాణంలోహెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవొద్దు.. ఎస్సై బి ప్రవీణ్ కుమార్

- "క్షతగాత్రులను వైద్యశాలకు తరలించడంలో పౌరుల బాధ్యతగా ఉండాలి"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16**

మునగాల:రోడ్డుప్రమాదాల క్షతగాత్రులను త్వరగతిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపినారు. రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా మునగాల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు, ఉద్యోగులకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ పట్టుకోవడం, ప్రమాద సమయంలో గోల్డెన్ హవర్, ప్రయాణ సమయంలో రోడ్డు వినియోగం మొదలగు అంశాల గురించి అవగాహనకల్పించారు. ఈసందర్భంగా ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు త్వరితగతిన క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైం లో చికిత్స అందించి ప్రాణదాతలు కావాలని కోరారు. అజాగ్రత్తల వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని. హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవద్దని ఇవి రక్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ వి సరిత,రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్ రామారావు, సీనియర్ అసిస్టెంట్ స్వప్న, రెవిన్యూ ఉద్యో గులు పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల పౌరులు తదితరులు పాల్గొన్నారు.




# “జగన్నాధపురం గ్రామంలో సిపిఎం పార్టీ,ఐద్వా,డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ముగ్గుల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు
- “తెలంగాణరాష్ట్రసాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైనది సంక్రాంతి పండుగ“
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16**

మునగాల:మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామంలో గురువారం సిపిఎం పార్టీ, ఐద్వా,డివైఎఫ్ఐ, రైతుసంఘం,వ్యవసాయకార్మిక సంఘం,ప్రజాసంఘల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈముగ్గుల పోటీలు గ్రామసర్పంచ్ బొల్లం యమున లింగరాజు, ప్రారంభించారు,అనంతరం మాట్లాడుతూ, సాంస్కృతి, సాంప్రదాయాలకు,నిలయమైనది సంక్రాంతి పండగ అని అన్నారు, ఈకార్యక్రమానికి సిపిఎం పార్టీమండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు,ఐద్వారాష్ట్ర కమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి,పార్టీజిల్లాకమిటీ సభ్యులు షేక్ సైదా,ఐద్వాజిల్లా కమిటీసభ్యురాలు షేక్ ఖాజాబి, మండలకమిటీసభ్యులు వీరబోయిన వెంకన్న,వెంపటి బ్రహ్మం. కలకోవసర్పంచ్ మండవ వెంకటాద్రి. మాజీసర్పంచ్ గురూజీ,ఐద్వా మండలకమిటీ సభ్యురాలు వెంపటి మైసమ్మ,శాఖాకార్యదర్శులు దైద సైదులు,భూతం వెంకన్న,డివైఎఫ్ఐ నాయకులు షేక్ ఖాదర్, దాసరి గురవయ్య,వెంపటి స్టాలిన్,గడ్డం గోవిందరాజు,చీమ శ్రీనివాస్, వెంపటి సూరి,రెడ్డిబోయిన మల్లేష్, బొల్లం రవి, షేక్ సలీం, సీమ సునీల్, షేక్ పీరు, మహిళాసంఘంసభ్యురాలు బొంత స్వరూప,మరియు తదితరులు పాల్గొన్నారు.



# విత్తన చట్టం,విద్యుత్ బిల్లు ను,వి బి జీ రామ్ జీ పథకం, లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి

- రైతు,కార్మిక సంఘాలు, ఎస్ కే ఎం డిమాండ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కార్మిక,రైతు,ప్రజా,గ్రామీణ పేదలను నిరంకుశంగా అణిచివేసే,ఉపాధికి దూరం చేసే అభివృద్ధి నిరోధక బీ జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చి అమలుకు పూనుకుంటున్న ప్రజా వ్యతిరేక బిల్లులను తక్షణమే రద్దు చేయాలని ఎఐకె ఎమ్ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతల రాంబాబు, ఎఐకె ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరి, ఎంసిపిఐ యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న లు కేంద్రంలోనిమోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద కార్మిక సంఘాలు,సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం)లు విత్తన చట్టం ను,విద్యుత్ బిల్లు ను,వి బి జీ రామ్ జీ పథకం , నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఉపాధి హామీ పథకం లో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాలను మోపడం అంటే ఇప్పటివరకు అమలు అవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంలో భాగమేనని స్పష్టం చేశారు.రైతు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోని బీ జే పీ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలకు పూనుకున్నదని అన్నారు. ఉపాది హామిని 125 రోజులకు పెంచామని చెప్పి, వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పనులను నిషేదిస్తున్నట్లు గా చేశారని,మిగిలినవి 65




రోజులేనని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తేవడం కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు అని అన్నారు.విత్తన, విద్యుత్ బిల్లుల మూలంగా రైతులు తమకు నచ్చిన,తమ పొలాల్లో పండే విత్తనాలను ఎంచుకునే హక్కు ను హరించడంలో కుట్రలో భాగంగా కార్పోరేట్ సంస్థలకు విత్తనాల ఎంపిక,మోటార్ లకు మీటర్లను బిగించే విద్యుత్ సంస్కరణ బిల్లులను తేవడం అన్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి నజీర్, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, పివై ఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, వెంకట్ యాదవ్, సుభాని, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం

- స్వర్గీయ కెక్కిరేణి శివకుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రక్తదానం ప్రాణదానంతో సమానమని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం తాళ్లగడ్డలో స్వర్గీయ కేక్కిరేణి శివకుమార్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన జన్మదినం సందర్భంగా బ్రైట్ ఫ్యూచర్ మరియు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తం కావా లంటే ఎవరో ఒకరు దానం చేయాలని, రక్తదానం వల్లనే ఎంతోమంది ప్రాణాలు నిలబడుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని అన్నారు. కరోనా సమయంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి , చాలా మంది ప్రాణాలను కాపాడి, అందరికి స్ఫూర్తి దాయకంగా నిలచిన స్వర్గీయ కెక్కిరేణి శివకుమార్ గౌడ్ జ్ఞాపకార్థం శనివారం ఆయన నివాసం వద్ద బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ మరియు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్వర్గీయ శివకుమార్ గౌడ్ చేసిన సేవలను జ్ఞాపకం చేసుకున్నారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ అమ్మ ఫౌండేషన్ రేఖ, బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ సభ్యులు దేవేందర్ గౌడ్, కే వేణు, గడ్డి మహేష్, సాయి రెడ్డి,, సిహెచ్ నవీన్, కేక్కి రేణి నాగయ్య, కెక్కిరేణి సత్యనారాయణ, రాపర్తి వెంకన్న, రాపర్తి జానయ్య, కుమ్మరి కుంట్ల లింగయ్య,కెక్కిరేణి ఆనంద్, రాపర్తి శ్రీను, పల్స వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# మురిసిన వంగర..పులకించిన భక్తజనం

- వంగరలో భక్తిప్రపత్తుల 'రథ' చక్రం
- శతాబ్ది వేడుకగా వీరభద్ర యాత్ర
- పీవీ ప్రభాకర్ రావు నేతృత్వంలో వైభవంగా ఉత్సవం

**నీలగిరి వార్త/నల్గొండ/ జనవరి 16**

ఆధ్యాత్మికతకు అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే వంగర వీరభద్ర స్వామి రథయాత్ర బుధవారం జనసంద్రాన్ని తలపించింది. భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు పూర్వీకుల కాలం నుండి వస్తున్న ఈ సంప్రదాయం, భక్తికి వారసత్వానికి వారధిగా నిలిచింది. పీవీ కుమారుడు పీవీ ప్రభాకర్ రావు, పీవీ శరత్ బాబు, పీవీ మదన్ మోహన్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావుతదితర కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ యాత్ర అత్యంత వైభవంగా సాగింది. ఈ రథయాత్ర కేవలం ఒక వేడుక కాదు, మా కుటుంబానికి దైవానికి ఉన్న అనుబంధం. మా నాయనమ్మ రత్నమ్మ పురుష సంతానం కోసం వీరభద్ర స్వామికి మొక్కుకుని, నాన్నని (పీవీ నరసింహారావు) దత్తత తీసుకోవడం వల్లే ఈ వంశం నేడు ఇలా ఉందనేది మా ప్రగాఢ విశ్వాసం. ఆ కృతజ్ఞతతోనే 1925 ప్రాంతంలో ప్రారంభమైన ఈ సంప్రదాయాన్ని నాన్న తన చివరి శ్వాస వరకు గౌరవించారు. ఆయన దేశ ప్రధానిగా ఉన్నా సరే, వంగర రథయాత్ర విశేషాలను అడిగి తెలుసుకునేవారు. ఇప్పుడు ఆ పవిత్ర బాధ్యతను మోసే అవకాశం మాకు దక్కడం పూర్వజన్మ సుకృతం అని పీవీ ప్రభాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 2,000 మంది భక్తులు పాల్గొన్నారు. పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో స్థానిక ప్రముఖులు మొందయ్య, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వందేళ్ల నాటి ఈ చరిత్రను నేటి తరం యువతకు పరిచయం చేస్తూ, వంగర గ్రామ ఐక్యతను చాటిచెప్పడమే ఈ రథయాత్ర ముఖ్య



ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ని నర్సంపేట పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్ రఘుపతి, సిసిఆర్ బి కి బదిలీ కాగా, ప్రస్తుతం సిసి ఆర్ బి లో విధులు నిర్వహిస్తున్న యం. శ్రీనివాస్ ను నర్సంపేట ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఊరూరా సంక్రాంత్రి సంబురాలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిమండలం లోని ఆయా గ్రామాలలో సంక్రాంత్రి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంత్రి ను పురష్కరించుకుని పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మంగాపురతండా లో గిరిజనలు నృత్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. సర్పంచ్ ధీరావత్ అశోక్తేణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, గోబ్రియా నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## కాశిబుగ్గ వివేకానంద కాలనీలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ జాగృతి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నూకల రాణిఆధ్వర్యంలో కాశిబుగ్గ వివేకానంద కాలనీ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది సంక్రాంతి కానుకగా మహిళలకు వారి యొక్క ముగ్గులను గుర్తించి వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికి కూడా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు కూచనరాహుల్ కొక్కరకొండ చిరంజీవి మహిళలు కే వసంత శంక పెల్లి అరుణ కె కవిత ఏ రజిత మహిళలు పాల్గొనడం జరిగింది.



## మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకున్న

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలను కుటుంబ సమేతంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల వద్ద మొక్కలను చెల్లించుకున్నారు. వనదేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.



## మేడారానికి పోటెత్తిన భక్తులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారానికి పోటెత్తిన భక్తులుతెలంగాణ : ములుగులోని మేడారం మహా జాతర కోసం భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ములుగు గట్టమ్మ తల్లి ఆలయం వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. జాగారం నుంచి మేడారం వరకు, కన్నెపల్లి, జంపన్నవాగు, హరిత హోటల్ వరకు వాహనాల రద్దీతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పార్కింగ్ కోసం వాహనాలను పొలాల్లోకి మళ్లిస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది.



# కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉంది

- ఎర్రజెండాలు ఒకే గొడుగు కింద కు ఖమ్మం సభ వేదిక

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తెలిపారు. స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ లో శుక్రవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అంతా ఒకే తాటిపై రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వందేళ్లు ను పూర్తి చేసుకున్న సీపీఐ ఖమ్మం లో ఈ నెల 18 న బహిరంగ సభ ను। నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కమ్యూనిస్టులు ఒకే గొడుగు కింద కు, వచ్చే విధంగా కార్యచరణ వేదిక గా నిలుస్తుందని అన్నారు. ఖమ్మం సభకు నేలకొండపల్లి నుంచి భారీ ఎత్తున తరలివెళ్లనున్నట్లు తెలిపారు. జాతీయ నాయకుల వేషధారణ. డప్పు వాయిద్యాలతో 3 కిలోమీటర్ల వరకు ప్రదర్శన చేయనున్నటు తెలిపారు. 3 వేల మందితో పెద్ద ఎతున జాతీయ నాయకుల వేషధారణ, డప్పు వాయిద్యాలతో 3 కిలోమీటర్ల వరకు ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. 3 వేల మందితో పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తున్నట్లు తెలిపారు. వామపక్షాలు ఏకతాటి పై రానున్నట్లు తెలిపారు. ఖమ్మం సభ కు అన్ని ఎర్ర జెండా పార్టీలను అహ్వానిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శన ను విజయవంతం



చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, అనంతు పుల్లయ్య, కాశీబోయిన అయోధ్య. ఎలగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 28వ డివిజన్ తుఫాన్ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన

- కేంద్ర ప్రభుత్వ పరిశీలకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తుఫాన్ వరద ముంపు ప్రాంతాలను పరిశీలనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు వచ్చిన అధికారులు వీరితోపాటు వరంగల్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో లు మిగీత అధికారులందరూ కూడా వీరితో పాల్గొనడం జరిగినది వచ్చిన అధికారులతో పాటు 28 డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ వచ్చిన అధికారులతో గందె కల్పన నవీన్ సాయి నగర్ కాలనీ బృందావన కాలనీ ఎన్టీఆర్ కాలనీ సంతోష్ మాత కాలనీ లో తిప్పుతూ ఈ యొక్క బొంది వాగు నీటిని ఎక్కడ వరకు వచ్చినాయి ఎంతవరకు నష్టం జరిగిందని అధికారులతో చెప్పడం జరిగినది ఈ విపత్తు నుండి కాలనీవాసులను దీని నుండి తొందరగా ఎటువంటి ప్రాబ్లమ్స్ లేకుండా చేయగలరని చెప్పడం జరిగినది కొంత మంది కాలనీవాసులతో కూడా మాట్లాడడం జరిగినది అలాగే మొన్న వచ్చిన విపత్తుకి ప్రభుత్వం నుంచి వచ్చిన 15 వేల రూపాయలు ఇంకా కొంతమందికి వచ్చేది ఉన్నది కొంతమందికి 15000 రూపాయలు రాలేదని కార్పొరేటర్ ను కలవడం జరిగినది వారికి అధికారులతో మాట్లాడి ఇప్పిస్తానని కార్పొరేటర్ తెలియడం జరిగింది. 15 వేల రూపాయలు పత్రిక ద్వారా ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది ఈ విషయంపై కలెక్టర్



కమిషనర్ స్పందించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో బిజెపి రజక సెల్ జిల్లా కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్ 28 డివిజన్ అధ్యక్షులు రామిని కృష్ణ సుమన్ శంకర్ సింగ్ నకాచారి రాము పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

- 750 మందికి వాసవిక్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో బహుమతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని శ్రీ గోవిందరాజుల గుట్ట పరిసర ప్రాంతాల్లో సంక్రాంతి పండుగని పురస్కరించుకొని వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ వారి ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడా లేని విధంగా ప్రజలు ఎవరి ఇంటి ముందర వారు పండగ వేళ వేసుకున్న ముగ్గులను సంస్కార భారతి వరంగల్ వారు పరిశీలించిన అనంతరం ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతి, 20 కన్సోలేషన్ బహుమతులతో పాటు ముగ్గులు వేసిన సుమారు 750 మంది మహిళలకు వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో బహుమతులను అందచేశారు. ఈసందర్భంగా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే దృక్పథంతో మాలాంటి మాస్ ఏరియాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్, సంస్కార భారతి వారికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కల్నాయక్, వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ మంచాల విజయ్ కుమార్, డిస్ట్రిక్ట్



ఇంచార్జ్ పొట్టి శ్రీనివాస్, క్లబ్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్, చెల్పూరు హేముచందర్, వి.నూతన్ కుమార్, జడ్.సీ అనంతుల కుమారస్వామి, పాల సత్యం, యాద శ్రీనివాస్, సంస్కార భారతి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బందెల మోహన్ రావు, రామల రవి, మల్లయ్య, సుమలత, రాజేశ్వరి, విజయలక్ష్మి, శిరీష, దివ్య తదితరులు పాల్గొన్నారు..

# ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ అదాయానికి గండికొట్టిన 15 మంది నిందితుల అరెస్టు,మరో 9 మంది పరారీ





- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రంలో సంచలం సృష్టించిన జనగామ, యాదాద్రి జిల్లాల్లో ధరణి, భూభారతీ రిజిస్ట్రేషన్లలో 3.90కోట్ల రూపాయల కుంభకోణంలో ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన మొత్తం ముఠాలోని 15 మందిని జనగామ పోలీసులు అరెస్టు చేయగా, మరో తొమ్మిది మంది ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు 63.19 లక్షల నగదు, బ్యాంక్లో 1లక్ష రూపాయలు, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వసునూరి బసవ రాజు, యాదాద్రి జిల్లా, జెల్లా పాండు, యాదాద్రి జిల్లా,మహేశ్వరం గణేష్ కుమార్,ఇయాదాద్రి జిల్లా, ఈగజులపాటి శ్రీనాథ్, జనగామ, యెనగంధుల వెంకటేష్, జనగామ,కోదురి శ్రవణ్, జనగామ,కొలిపాక సతీష్ కుమార్, కొడకండ్ల (ఎం), జనగామ,తడూరి రంజిత్ కుమార్, నర్మెట్ట, జనగామ, దుంపల కిషన్ రెడ్డి, ఆత్మకూర్ (ఎం), యాదాద్రి జిల్లా, దశరథ మేఘావత్ , తుర్కపల్లి,నారా భాను ప్రసాద్, యాదగిరిగుట్ట, గొపగాను శ్రీనాథ్, యాదాద్రి జిల్లా ఒగ్గు కర్నాకర్ , యాదాద్రి జిల్లా, కమల్ల శివ కుమార్, అమంగల్, నల్లగొండ,అలేటి నాగరాజు, యాదాద్రి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో అన్లైన్ సర్వీస్ నిర్వహించేవారని, ఇందులో నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను అన్ లైన్ సెంటర్లతో పరిచయం చేసుకోని చేల్లించాల్సన మొత్తాన్ని ఏన్.ఆర్.ఐ ఖాతా పే చేస్తానని చెప్పి రైతుల నుండి మొత్తం డబ్బులను మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించి అట్టి వసూలు చేసిన డబ్బు నుండి అన్లైన్ సర్వీస్ వ్యక్తులకు మద్యవర్తులకు కమిషన్ చోప్పున డబ్బు అందజేస్తూ ఇ చాలాన్ని ప్రధాన నిందితుడుకి పంపిచేవాడన్నారు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు అట్టి ధరణీ/ భూభారతీ వెబ్సైట్లో ఇన్ స్పెక్ట్ ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చాలన్ రుసుము తగ్గించేవాడని, అనంతరం అట్టి ఛలాన్ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడని, ఇదే క్రమంలో నిందితులు మొబైల్ ఆప్లికేషన్ ను ఉపయోగించి నిందితులు ప్రభుత్వానికి చెల్లించిన రుసుము కు సంబంధించి వెబ్సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసి అనంతరం మార్పు చేసిన రుసుమును మాత్రమే ప్రభుత్వానికి చెల్లించిన నకిలీ చలాన్లను స్థానిక యం.ఆర్.ఓ/ రిజిస్ట్రేషన్ కార్యాలయములో మద్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసాలకు పాల్పడేవారన్నారు. ఈ విధంగా ప్రధాన నిందితులు ఇద్దరు సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడి కావున జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మధ్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూ భారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్ సైట్లో నమోదు చేసేవారని, ఇందుగాను ప్రధాన నిందితులు మిగితా వారికి పది శాతం నుండి 30శాతం వరకు కమిషన్ చెల్లించేవారన్నారు. ఈ కేసుకు సంబంధించి జనగామ, యాద్రాద్రి జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబంధించిన లావా దేవిల్లో నిందితులు మోసాలకు పాల్పడ్డారరని, అలాగే ఈ రెండు జిల్లాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి 22 కేసులు నమోదు కాబడ్డాయని, ఇందులో జనగామ జిల్లాలో 7కేసులు, యాదాద్రి జిల్లాలో 15కేసులు నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ ముఠా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎ.ఎస్పీ పండరి చేతన్, జనగామ ఇన్సెస్పెక్టర్ సత్యనారయణ రెడ్డి, రఘునాథ్పల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఇతర ఎస్.ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# భూంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఛాంపియన్ టీం. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ కే కార్తీక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భూంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో నాలుగు టీం లో పాల్గొన్నాయి క్వాలిఫైయర్.1 భాస్కర్ టీం మరియు సురేష్ టీం ఆడగా డ్రా మ్యాచ్ అయింది తర్వాత సూపర్ ఓవర్ లో సురేష్ టీం బ్యాటింగ్ కు వచ్చిన కె కార్తీక్ ఆరు బంతుల్లో 10 రన్స్ కొట్టాడు తర్వాత భాస్కర్ టీం ఆరు బంతాల్లో 11 రన్స్ చేయాల్సి ఉండగా సెకండ్ ఇన్నింగ్లో బ్యాటింగ్ కు వచ్చిన సాయిలు ఫస్ట్ బాల్ డాట్ చేసి తర్వాత బాల్ షార్ట్ కొట్టడానికి ప్రయత్నం చేసి నేరుగా ఫీల్డర్ చేతిలోకి క్యాచ్ ఇచ్చి వెనితిరిగాడు తర్వాత బ్యాటింగ్ వచ్చిన నవీన్ తర్వాత బంతికి షార్ట్ కొట్టడానికి ప్రయత్నం చేసి నేరుగా పిల్లర్ కు క్యాచ్ ఇచ్చి వెనితిరిగాడు. అనంతరం ఫైనల్ కు సురేష్ గౌడ్ టీం వెళ్ళింది అనంతరం తర్వాత ఎలిమినేటర్ మ్యాచ్ స్టార్ట్ అయింది. భాస్కర్ టీం మరియు లక్ష్మణ్ టీం పోటా పోటీగా ముందుకు సాగింది అనంతరం లక్ష్మణ్ టీం విజయం సాధించగా. ఫైనల్ మ్యాచ్ సురేష్ గౌడ్ మరియు లక్ష్మణ్ టీం ఫైనల్ కు చేరాయి. ఫస్ట్ ట్రాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన సురేష్ గౌడ్ టీం 12 ఓవర్ 50 రన్స్ ఐదు వికెట్లు కోల్పోయాయి సెకండ్ ఇన్నింగ్స్ కు దిగిన లక్ష్మణ్ టీం 9 ఓవర్ లకు 35 రన్స్ చేసి పదవి వికెట్లు కోల్పోయాడం జరిగింది అనంతరం సురేష్ గౌడ్ టీం 16.రన్స్ తేడాతో గెలుపొందడం జరిగింది. గెలిచిన టీంకు భూంపల్లి గౌడ్ సంఘ తరఫున బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ యువత చెడు అలవాటు నుంచి దూరంగా ఉండేలా మద్యం వద్దు మైదానం వద్దు గంజాయి వద్దు గ్రౌండ్ మనకు హద్దు అనన్య నినాదాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు క్రీడల్లో గ్రామీణ వివాహకులు క్రమశిక్షణ ఐక్యత సేవాభావం క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గౌడ్ సంఘ సభ్యులు తెలిపారు విజేతలు సురేష్ గౌడ్ టీం సభ్యులు వి నవీన్. జె విజయ్. జి శ్రీకాంత్. కె కార్తీక్. పి రవితేజ. వి కార్తికేయ. టి వినయ్. సాయి తేజ పి సాత్విక్. ఆర్ భాస్కర్. వి తేజ. మరియు గౌడ్ సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఉమ్మడి జిల్లాల ఎన్నికల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీకి చెందిన జనసేన కార్యకర్తలతో ఉమ్మడి జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ జనసేన నేతలతో మున్సిపల్ ఎన్నికల కోసం చర్చించారు. వారిని ఉద్దేశించి మచ్చ సుధాకర్ మాట్లాడుతూ రాబోయే మునిసిపాలిటీ ఎన్నికల్లో గెలుపు దిశగా ప్రతి జనసేన కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జనసేన నాయకులు నక్క మల్లేశం జాజారీ దినేష్, నక్క మల్లేశం, జీవన్ నాయక్, అరవింద్, అరుణ్, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అరెస్ట్‌ను నిరసిస్తూ కామారెడ్డి కలెక్టరేట్ వద్ద నిరసన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిజామాబాద్ జర్నలిస్టుల అరెస్ట్‌ను నిరసిస్తూ కామారెడ్డి కలెక్టరేట్ వద్ద నిరసన విలేకరుల అరెస్ట్ హేయమైన చర్య అని కామారెడ్డి జర్నలిస్టులు అన్నారు. కలెక్టరేట్ వద్ద వారు ధర్నా నిర్వహించారు. జర్నలిస్టుల అరెస్ట్ హేయమైన చర్య అని కామారెడ్డి జర్నలిస్టులు అన్నారు. కలెక్టరేట్ వద్ద వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న ఎన్టీవీ (చీ ఎం) జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం, వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు.

**మీడియాపై దాడి గర్హనీయం**

సమాజంలో నాల్గో స్తంభంగా కొనసాగుతున్న మీడియాపై దాడి తగదని జర్నలిస్టులు పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడం వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి పోలీసులు కార్యాలయంలోకి వెళ్లి అరెస్టు చేయడం సరికాదన్నారు. చట్టపరంగా ముందుకు వెళ్లాలి తప్ప ఇలాంటి అణిచివేతను జర్నలిస్టు సంఘాలు ఖండిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు), టెంజు, టీడబ్ల్యూజేఎఫ్, టీఎస్యూజే జర్నలిస్టులు, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను ఖండిస్తూ ధర్నా

- టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్‌టీవీ విలేకరులు నిర్వహించిన నిరసన ధర్నాకు టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొంది. ఎన్‌టీవీ విలేకరులు టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు, సభ్యులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఎన్‌టీవీ విలేకరులకు మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల అరెస్టులను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి మున్సిపాలిటీలో రిజర్వేషన్ల ఖరారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో 92 వార్డులు ఉన్నాయి. ఈ మేరకు ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లు ఖరారు చేసింది. మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఓటరు తుది జాబితా విడుదల చేయగా తాజాగా మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లు ఖరారు చేశారు. కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో 92 వార్డులు ఉన్నాయి. కామారెడ్డిలో 49, బాన్సువాడ లో 19, ఎల్లారెడ్డిలో 12, బిచ్కుందలో 12 వార్డులున్నాయి. కామారెడ్డి మున్సిపాలిటీ లో 99,313 మంది ఓటర్లు, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 13,265 మంది, బాన్సువాడ మున్సిపాలిటీలో 24,188 మంది, బిచ్కుంద మున్సిపాలిటీలో 12,759 మంది ఓటర్లు ఉన్నారు. తాజాగా ఈ మున్సిపాలిటీలలో రిజర్వేషన్లు ఖరారయ్యాయి మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఇలా..కామారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 49 వార్డులుండగా అందులో జనరల్ మహిళ 13, జనరల్ 12, బీసీ మహిళ -9, బీసీ జనరల్ -10, ఎస్సీ మహిళ 2, ఎస్సీ జనరల్ 2, ఎస్టీ జనరల్ 1 బాన్సువాడ మున్సిపాలిటీలో 19 వార్డులలో జనరల్ మహిళ 5, జనరల్ 5, బీసీ మహిళ 3, బీసీ జనరల్ 3, ఎస్సీ మహిళ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్టీ జనరల్ 1, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 వార్డులలో జనరల్ మహిళ 4, జనరల్ 2, బీసీ మహిళ 1, బీసీ జనరల్ 2, ఎస్సీ మహిళ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్టీ జనరల్ 1, బిచ్కుంద మున్సిపాలిటీలో 12 వార్డుల్లో జనరల్ మహిళ 4, జనరల్ 2, బీసీ మహిళ 1, బీసీ జనరల్ 2, ఎస్సి మహిళ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్టీ జనరల్ 1 స్థానాలు కేటాయించారు. ప్రస్తుతం వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉంది.

**మహిళలకు రిజర్వేషన్లు ఇలా**

జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో మహిళలకు రిజర్వేషన్లు భారీగా కేటాయించినట్టుగా తెలుస్తోంది. ముఖ్యంగా కామారెడ్డి మున్సిపాలిటీలో అత్యధికంగా మహిళలకు స్థానం కల్పించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డుల్లో 24 స్థానాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించగా బాన్సువాడలో 19 వార్డుల్లో 9 స్థానాలు, ఎల్లారెడ్డిలో 12 వార్డులలో 6, బాన్సువాడలో 12 వార్డులలో 6 స్థానాల చొప్పున కేటాయించారు.

# బిజెపిలో చేరికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డుకి చెందిన 10 మంది యువకులు కేంద్రంలోని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై, బీజేపీ సిద్ధాంతాలు నచ్చి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు చేతుల మీదుగా బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ కండువా కప్పుకొని బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది.



# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు

- భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
- అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
- మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము
- వేములవాడ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రూ. కోటి నిధులతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.









# సమ్మక్కసారలమ్మ జాతర, సంక్రాంతి సెలవులతో భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్కసారలమ్మ జాతర ప్రారంభం కావడం, వరుసగా సంక్రాంతి సెలవులు రావడంతో శుక్రవారం భక్తుల రద్దీ భారీగా నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులు ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, వివిధ మొక్కులు నెరవేర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వయంగా పర్యవేక్షిస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు మొత్తం 61,767 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 4,772 కోడె మొక్కులు చెల్లించినట్లు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు మరియు ఆలయ ఏఈవోలు అశోక్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు.







# కాంగ్రెస్ నాయకులు సందీప్ కు పరామర్శ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలోజి సందీప్ తల్లి మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి భౌతికకాయానికి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇచ్చట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ నేతలు మరియు మొట్టల మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నేతి శ్రీనివాస్ పావని దంపతులకు ఘన సన్మానం

- శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్ పావని దంపతులకు ఘన సన్మానం చేసి శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేసిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు శివపార్వతుల కళ్యాణం రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1ఫిబ్రవరి తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.



# సంక్రాంతి పర్వదినాన భీదలకు వస్త్రదానం షిర్డీ సాయిబాబా మందిరంసేవాభావం

మార్కాపురంజిల్లాజనవరి 15నీలగిరి వార్త ప్రతినిధి.

మార్కాపురం పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం, నెహ్రూ బజార్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పేదలు, భీదలు, అనాధలు, సన్యాసులకు సుమారు 950 మందికి దుప్పట్లు పంపిణీ చేసే వస్త్రదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగరాజు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాల్గొని, మందిరం చేస్తున్న సేవలను అభినందించారు. సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మందిరం కార్యదర్శి గోపాలుని హరిహర రావు మాట్లాడుతూ,షిర్డీ సాయిబాబా మందిరం ద్వారా ప్రతిరోజూ నిత్యాన్నదానం, మెడికల్ క్యాంపులు, పుస్తకాల పంపిణీ, పాదరక్షల దానం, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా గత ఇరవై సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన పేదలకు వస్త్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి పి.ఎల్.ఎన్.వి. నాగరాజు, కమిటీ సభ్యులు రామడుగు నాగ గోపి, చితిరాల పవన్, గోపిశెట్టి కొండయ్య, సాయిబాబా, రమణారెడ్డి, విజయ్, మధు, కృష్ణమోహన్, వెంకటేశ్వర రెడ్డి, ఖరీం, సూరే నాగేశ్వర రావు, మహిళా కమిటీ, యూత్ కమిటీ సభ్యులు, మందిరం మేనేజర్ సతీష్ నాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.





# రైతుల పంటలకు గిట్టుబాటు ధరల కల్పన

- వానాకాలం సీజన్‌లో కందుల కొనుగోళ్లు
- లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం,జనవరి16 నీలగిరి వార్త

రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వానాకాలం 2025-2026 సీజన్‌లో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. శుక్రవారం.. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో ఓ÷ఖ కొనుగోళ్లు ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగవుతున్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల. వాస్తవానికి సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని తుమ్మల తెలిపారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 8,000 ఓ÷ఖ నిర్ణయించామన్నారు. అయితే.. ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,200 వరకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1,71,310 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని వివరించారు. 2025 డిసెంబర్ 27 నుంచి 2026 మార్చి 26 వరకు కొనుగోళ్లు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు. జనవరి 16 నాటికి 32 మంది రైతుల నుంచి 30.25 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగుతాయనే అంచనా వేశామని వెల్లడించారాయన. వీటి మొత్తం విలువ రూ. 0.24 కోట్లు ఉంటుందని అంచనా వేశామని పేర్కొన్నారు మంత్రి. నారాయణపేట జిల్లాలో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఆయా పంటల రాకల ఆధారంగా ఇతర జిల్లాల్లోనూ దశలవారీగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాతలు మధ్యవర్తులకు పంటను అమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. టీజీ మార్క్‌ఫెడ్ కేంద్రాలకు మాత్రమే పంటను తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు మొత్తాన్ని డీబీటీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు భరోసానిచ్చారు.

# సీనియర్స్ ఖోఖో నేషనల్ ఛాంపియన్స్ మహారాష్ట్ర, రైల్వేస్



- రన్నరప్స్ గా ఒడిశా, మహారాష్ట్ర.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

58వ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ ను మహిళల్లో మహారాష్ట్ర, పురుషుల్లో రైల్వేస్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ లు కైవసం చేసుకున్నాయి. కాజీపేట రైల్వే స్టేడియంలో గురువారం 2025లో పూరిలో జరిగిన 57వ నేషనల్స్ ఫైనల్స్ ఫలితాలు ఇక్కడ పునరావృతం అయ్యాయి. నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠ భరితంగా జరిగిన మహిళల ఫైనల్లో మహారాష్ట్ర జట్టు కేవలం ఒక డ్రీమ్ పాయింట్ తేడాతో 23-22 స్కోర్ తో ఒడిషాను ఓడించింది. టాస్ ఓడి అటాకింగ్ చేసిన మహారాష్ట్ర పది పాయింట్లు కైవసం చేసుకుంది. ప్రియాంక ఇంగ్లే 4, పూజా పర్గడే రెండు పాయింట్లు సాధించారు. ఒడిషా జట్టు డిఫెన్స్ లో అర్చనా ప్రధాని 2:10, శుభశ్రీ సింగ్ 1:50,అర్చన మాజీ 1:50 నిమిషాల పాటు మ్యాట్ పై నిలవడం, ప్రతిగా ఒడిశా రెండు డ్రీమ్ పాయింట్లు సాధించింది. రెండవ టర్న్ లో ఒడిశా అర్చన ప్రధాని , మంగల్ మాజీలు రాణించడంతో 8 పాయింట్లు స్కోర్ చేసింది. మహారాష్ట్రలోని సంధ్య సూర్వసే 2:30, ప్రియాంక ఇంగ్లే 2:00 , అశ్విని షిండే 1:20 ని.లపాటు మ్యాట్ పై నిలిచారు. అంతేగాక 3 డ్రీం పాయింట్లు లభించాయి. దీంతో మ్యాచ్ అర్ధ భాగం ముగిసే సరికి 13-10 స్కోర్ తో మహారాష్ట్ర ముందంజలో నిలిచింది. 3వ టర్న్ లో ఒడిషా డిఫెండర్ లు అద్భుత ప్రతిభ కనబరిచారు. అర్చనా మాజీ 1:50, మధు స్మిత 1:40, రూపాలి ప్రధాన్ 1:19 ని.లపాటు మ్యాట్ పై నిలవడమేగా రెండు డ్రీమ్ పాయింట్లు సాధించారు. ఈ టర్న్ లో మహారాష్ట్ర కేవలం 8 పాయింట్లు స్కోర్ చేసింది. వీటిలో ఆరు ప్రియాంక ఇంగ్లే సాధించి తన జట్టుకు 21 -12 ఆధిక్యాన్ని ఇచ్చింది. చివరి టర్న్ లో డ్రీం పాయింట్లు ఇవ్వకుండా పది పాయింట్ల లక్ష్యసాధనతో ఒడిషా క్రీడాకారిణీలు తీవ్రంగా శ్రమించారు. మహారాష్ట్ర లోని సందదామోరె కీలక సమయంలో రాణించి 2:40, రేష్మ రాథోడ్ 1:30 ని.ల పాటు డిఫెన్స్ లో మ్యాట్ పై నిలిచారు. ఒడిశా పది పాయింట్లు సాధించినప్పటికీ, రెండు డ్రీం పాయింట్లు ఇవ్వడంతో ఓటమి చెందారు.

### వరుసగా రెండోసారి...

రైల్వేస్ జట్టు సమిష్టి కృషి ఫలితంగా వరుసగా రెండోసారి ఛాంపియన్షిప్ సాధించింది. ఫైనల్ లో రైల్వేస్ ఐదు పాయింట్ల తేడాతో 26-21 స్కోర్ తో మహారాష్ట్రను మట్టి కరిపించింది. ఈ మ్యాచ్ లో రైల్వేస్ లోని అంతర్జాతీయ ఆటగాడు రాంజీ కశ్యప్ 2:30 , మహేష్ షిండే ,దిలీప్ కండ్వీ, జగన్నాథ్ దాస్ లు చెరో 1:40 ని.లు మ్యాట్ పై నిలవగా, అటాకింగ్ లో ఆదిత్య గన్ పూలే, అభినందన్ పాటిల్, జగన్నాథ్ దాస్ లు చెరో 4 పాయింట్లు స్కోర్ చేశారు. మహారాష్ట్ర జట్టులోని ప్రతీక్ వైకర్ 1:55, శుభం థోరట్ 1:40, అనికేత్ చెంద్వానే 1:30 ని.లు మ్యాట్ పై నిలవగా, అటాకింగ్ లో అనికేత్ చెంద్వానే 6 పాయింట్లు సాధించాడు. పురుషుల విభాగంలో మూడు, నాల్గవ స్థానంలో కొల్హాపూర్, ఒడిషా, మహిళల్లో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఢిల్లీ జట్లు నిలిచాయి. ఉత్తమ క్రీడాకారులుఈ ఛాంపియన్షిప్ లో ప్రతిష్టాత్మక ఏకలవ్య అవార్డుతో పాటు బెస్ట్ ఆల్ రౌండర్ పురస్కారాన్ని రాంజీ కశ్యప్ (రైల్వేస్), రాణి లక్ష్మి అవార్డు సహా బెస్ట్ ఆల్ రౌండర్ ను సంధ్య సుర్వసే (మహారాష్ట్ర) అందుకున్నారు. బెస్ట్ డిఫెండర్లుగా ప్రతీక్ వైకర్ (మహారాష్ట్ర ) అర్చన ప్రధాన్ (ఒడిశా), బెస్ట్ అటాకర్ లుగా అభినందన్ పాటిల్



(రైల్వేస్), ప్రియాంక ఇంగ్లే (మహారాష్ట్ర)లు అవార్డులు అందుకున్నారు. వీరికి జ్ఞాపికలు సహా ప్రశంసా పత్రాలను ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు భంవార్ సింగ్ పలాడ, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఉప్ కార్ సింగ్ విర్క్ , ఫెడరేషన్ టోర్నమెంట్స్ చైర్మన్ ఎం ఎస్ త్యాగి, ఫెడరేషన్ ఎథిక్స్ కమిషన్ చైర్మన్, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, తెలంగాణ , వరంగల్ జిల్లా అసోసియేషన్ల ప్రధాన కార్యదర్శులు నాతి కృష్ణమూర్తి, తోట శ్యాంప్రసాద్, టెక్నికల్ అఫీషియల్స్ రాజారపు రమేష్, కుసుమ సదానందం , సురేంద్ర విశ్వకర్మ తదితరులు అందజేశారు.

# వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో





- అంగరంగ వైభవంగా 121 మంది మహిళలతో కైలాస గౌరీ వ్రతం
- సువాసిని పూజ నోములు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఎం జి రోడ్డు వారిచే సంక్రాంతి పండుగ సందర్భంగా రామన్నపేట ఆర్యవైశ్య సత్రంలో అంగరంగ వైభవంగా 121 మంది మహిళలతో కైలాస గౌరీ వ్రతము లక్ష గాజులు, సుహాసిని పూజ నోము సుమారు 600 మంది భక్తులతో జరిపించినారు సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ మాట్లాడుతూ ఈ సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నం ఈ నోముల కార్యక్రమం గత రెండు సంవత్సరల నుంచి జరుపుతున్న విషయం తెలిసిందే ఇట్టి కార్యక్రమానికి మన సంఘ కార్యవర్గ సభ్యులు సభ్యుల సహాయ సహకారలతో చేయడం జరిగింది. మహిళా సభ్యురాలు ఇరుకుల్ల రాజమణి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ఇంత చక్కటి నోము నోముకోవటం వల్ల కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు నిండా ముత్తయిదతనము కలుగుతుందని ఈ నోము కు వరంగల్,హనుమకొండ హైదరా బాద్, భూపాలపల్లి ప్రాంతల నుండి మహిళ లు వచ్చి నోముకున్నారు. సంఘ కార్యవర్గానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు మహేష్ బాబు,ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు సంఘం కార్యదర్శి అకినపల్లి సత్యనారాయణ, కోశాధికారి బెజుగం రజనీకాంత్, వ్యవస్థాపకులు వెలగందుల రమేష్,కుంచం, వీరభద్ర రావు,తోట నవీన్ కుమార్ దివ్వెల శ్రీనివాస్, వెంకటకృష్ణ,పనేష్, నాగరాజు, రాజన్న, విశ్వప్రసాద్,పసునూరి శ్రీనివాస్, అయిత శ్రీనివాస్, అశోక్, కిషోర్, శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్

- దేశం చుట్టిన దొంగ
- పలు రాష్ట్రాలలో కేసులు..
- షాద్ నగర్ లో కూడా భారీ చోరీ..
- తెరదించిన షాద్ నగర్ పోలీసులు..
- నిందితుడు మహారాష్ట్ర పండరిపూర్ వాసి
- తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ లో చోరీలు..
- వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్
- ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ దొంగతనానికి చెక్

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

16/01/2026

ఒక ఊరు కాదు.. ఒక రాష్ట్రం కాదు.. మొత్తం దేశాన్నే చుట్టాడు.. పలు రాష్ట్రాలలో తాళం వేసి ఉన్న ఇళ్ళనే టార్గెట్ చేశాడు.. సుమారు 300 ఇళ్లలో దొంగతనాలు చేసి రికార్డు సృష్టించాడు.. అదే తరహాలో షాద్ నగర్ ను కూడా టార్గెట్ చేసి ఇక్కడి పోలీసుల వలలో చిక్కాడు.. మహారాష్ట్ర లోని పండరీపూర్ కు చెందిన ఓ దొంగ కథకు షాద్ నగర్ పోలీసులు మొత్తానికి తెరదించారు. దొంగ ప్రవర్తన, నడిచే స్టైల్ చూసి మన పోలీసులు ఇట్టే పట్టేశారు. ఫ్యూచర్ సిటీ నూతన కమిషనరేట్ కార్యాలయ పరిధిలో భారీ దొంగతనానికి స్థానిక పోలీసులు చెక్ పెట్టడం విశేషం. షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

### దొరకని దొంగ..

మహారాష్ట్రలోని పండరీపురం ప్రాంతానికి చెందిన అశోక్ కులకర్ణి అలియాస్ సచిన్ తల్లిదండ్రులు లేని అనాధ. తన 12 ఏళ్ల వయసు నుంచి దొంగతనాలు చేస్తూ జీవితాన్ని గడుపుతున్నాడు. ఆ సమయంలో పోలీసులకు చిక్కి పోస్టల్ స్కూల్లో విద్యను అభ్యసించాడు. తరువాత కాలంలో బెల్గావ్ సెంట్రల్ జైల్లో ఏడు సంవత్సరాల జైలు శిక్షణ అనుభవించాడు. తాళాలు వేసి ఉన్న ఇండ్లే ఇతని టార్గెట్. అలా తెలంగాణతో పాటు కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కలిపి 300 కు పైగా దొంగతనాలు చేశాడు. పలుచోట్ల ఇతనిపై కేసులు నమోదయ్యాయి. ఇక్కడ మాత్రమే కాదు శంషాబాద్, మహబూబ్ నగర్లలో కూడా ఇతనిపైన కేసులు ఉన్నాయి. ఒక రాష్ట్రం



నుంచి మరొక రాష్ట్రానికి మారుతూ దొంగతనాలు చేస్తున్న ఇతను పోలీసులకు మింగుడు పడేని సరుకుగా మారాడు. అందుకే ఎన్ని దొంగతనాలు చేసినా ఎక్కడ కూడా ఇతను పట్టు పడలేదు.. ఇక వర్తమానం లోకి వస్తే..

### దొరికిపోయాడు ఇలా..

గత ఏడాది డిసెంబర్ 20వ తేదీన పట్టణంలో నివాసముండే ఉన్నాడా అశోక్ గౌడ్ ఇంటికి తాళం వేసి తమ అత్తగారి ఇంటికి వెళి 23వ తేదీ రోజున ఇంటికి తిరిగివచ్చాడు. వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టబడి ఉంది. బీరువాలో ఐదు లక్షల నగదు, బంగారం, వెండి మాయం అయ్యాయి. దీనిపై అతను పోలీసులకు ఫిర్యాదు చేయగా పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ మొదలైంది. డిఐ వెంకటేశ్వర్లు, శివారెడ్డి సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఇతను జాతీయస్థాయి దొంగని గుర్తించారు. విచారణ మొదలుపెట్టారు. చివరికి ఇతని స్వస్థలం మహారాష్ట్రలోని పండరిపూర్ అని గుర్తించారు. ఇతను ఢిల్లీలో ఉన్నట్లుగా తెలుసుకొని చాకచక్యంగా ఇతని పట్టుకున్నారు. ఇతని వద్ద బంగారు గొలుసు, రెండు చెవి కమ్మలు, మూడు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయిలో విచారణ జరిపి ఇతడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను సీఐ విజయ్ కుమార్ అభినందించారు..

# అమ్మకు ఘన నివాళులు



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి సీనియర్ నాయకులు ఓరు గొండ రాజశేఖర్ అత్తమ్మ గర్రేపెల్లి రాధమ్మ అనారోగ్యంతో శుక్రవారం ఉదయం కన్నుమూసారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న రాధమ్మ అంటే తెలియని వ్యక్తులు ఉండరు. రెండున్నర దశాబ్దాల క్రితం వరకు కమ్యూనిస్టు పార్టీ జరిపిన ఉద్యమాల్లో పాల్గొంటూ మహిళల అధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల్లో రాధమ్మ క్రియాశీల పాత్ర పోషించారు. మహిళల పై జరిగిన అకృత్యాలు, గుండగిరి, త్రాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్లు, రోడ్లు వంటి బస్తీ ప్రజల కనీస వసతులు కోసం తన గళం వినిపించారు. మందమర్రికి చెందిన అనేకమంది గొప్ప వ్యక్తులను కడుపున పుట్టిన సొంత బిడ్డలుగా భావించి ఆశ్రయం ఇచ్చి అన్నం పెట్టిన మాతృ మూర్తి రాధమ్మ గొంతు మూగబోయింది. రాధమ్మ మరణ వార్త తెలుసుకున్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు భగత్ సింగ్ నగర్ లోని ఓరుగొండ రాజశేఖర్ గృహానికి చేరుకుని రాధమ్మకు ఘన నివాళులు అర్పించారు. రాధమ్మ సేవలు ఆదర్శప్రాయం అంటూ గుర్తు చేసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలిపారు. అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బోడ జనార్ధన్, నాయకులు జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్, బండారి సూరిబాబు, కంపెల్లి సమ్మయ్య, రాజరమేష్, బడికెల సంపత్, బట్టు రాజకుమార్, మామిడాల శంకర్, మర్రి దీపక్, పల్లె నర్సింహులు, హోటల్ కిషోర్ లు పాల్గొని పాడె మోసి వీడ్కోలు పలికారు..

# రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ







**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1731 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా వరంగల్ వాస్తవ్యులు నామోజు దేవమ్మ వర్ధంతి సందర్భంగా వీరి కుమారుడు కోడలు నామోజు జగన్నాథచారి యాక లక్ష్మి దంపతులు, మనుమడు మనుమరాలు నామోజు కనకచారి విజయలక్ష్మి శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహాలత ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు పాత సంతోష్ ప్రతాప నటరాజు సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ గొట్టం శ్రీనివాస్ నామాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామలింగేశ్వరుడి స్వామి మహా రథోత్సవం

**- భక్తులతో కిక్కిరిసిన రాంపురం గ్రామం...**

**మంత్రాలయం, జనవరి 16 నీలగిరి వార్త**



మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం నయానానందికంగా సాగింది. ఆలయ ధర్మకర్తలు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి, వై.ధరణి రెడ్డి నేతృత్వంలో వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ముందుగా ఉత్సవమూర్తి రామలింగేశ్వరుడికి గ్రామోత్సవం నిర్వహించి ధర్మకర్తల ఇంటి వరకు వైభవంగా ఉత్సవమూర్తి ని ఊరేగించారు. అక్కడ స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి పల్లకిలో ఆలయం వరకు ఊరేగింపు గా తీసుకుని వచ్చారు. అనంతరం అర్చకులు వేదపఠనాలు గావిస్తూ మహా రథం పై కొలువుంచి యాత్ర కు అంకురార్పణ పలికారు. శివనామస్మరణ పఠిస్తూ భక్తులు రథం గొలుసులను చేతబూని రథాన్ని ముందుకు లాగారు. ఆలయం నుంచి 100 మీటర్ల మేర రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. రథోత్సవ సమయంలో అరటి కాయ లు విసిరి మొక్కలు తీర్చుకున్నారు. వేలాదిగా భక్తులు కర్ణాటక, తెలుగు రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో రాంపురం క్షేత్రం రద్దీగా గా మారింది. జాతర లో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరు, గుంతకల్లు, ఉరవకొండ, కర్నూలు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి, వై.ధరణి రెడ్డి పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమానికి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ. మోహన్ రెడ్డి , ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి , ప్రకాశం జిల్లా యర్రగుండ పాలెం ఎమ్మెల్యే చంద్ర శేఖర్, మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి , వై.వెంకట్రామిరెడ్డి, వైస్సార్సీపీ నేతలు వై. మనోజ్ రెడ్డి , వై. భీమారెడ్డి, వై.కపిల్ రెడ్డి, వై. నైరుతి రెడ్డి, రుద్రగౌడ్, చంద్ర శేఖర్, కురువ శశికళ, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి తో పాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల అనుబంధ విభాగాల నాయకులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవ సందర్భంగా మంత్రాలయం, కోసిగి సీఐలు రామంజులు, మంజునాథ్, ఎస్ఐ లు విజయ్ కుమార్, మల్లికార్జున, నిరంజన్ రెడ్డి, ,ఆధ్వర్యంలో 60 మంది సిబ్బంది తో ఇలాంటి అవాంఛనీయ ఘటన సంఘటన చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

# కోడిపందాలు గుండాట పేకాటతో సంక్రాంతి ముగింపు

**- తాళ్లపూడి మూడు పందాలు ఆరు గెలుపులు గా సంక్రాంతి సంబరాలులి - వివాదాలకు, బారి బహుమానాలకు నెలవుగా జనసేన ఎంపిటిసి హరిబాబు బరి - ఎస్పీ దృష్టికి తాళ్లపూడి మండల సంబరాలు**

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండలం లో సంక్రాంతి సంబరాలు పేరుతో మూడు రోజులు పాటు జరిగిన కోడిపందాలు ల్లో ప్రజలు ఆనందోత్సాహాలతో గడిపారు. ఎప్పుడు లేనిది పందాల బరుల్లో బౌన్సర్లు, గొడవలు జరగకుండా స్పెషల్ ఫోర్స్ మలకపల్లి, వేగేశ్వరపురం గ్రామాల్లో దర్శన మిచ్చారు. ఎనిమిది చోట్ల కోడి పందాలు నిర్వహించగా, అన్నిటికంటే మండలం లోని మలకపల్లి శివారు లో ఎన్డీయే కూటమి లోని జనసేన పార్టీకి చెందిన పెద్దేవం ఎంపిటిసి వీరా హరిబాబు ఏర్పాటు చేసిన కోడిపందాలు జన రంజకంగాను, వివాదాలకు నెలవుగా మారాయి. పందాలు తిలకించెందుకు వీలుగా పెద్ద గ్యాలరీ, జోడిపంధాలు లో గెలిచిన వారికి ఒక కార్, మూడు మోటార్ బైక్స్ (బుల్లెట్లు) ప్రకటించటం తో ఇక్కడ లక్షల రూపాయలు భారీగా చేతులు మారాయి. అలాగే ఇక్కడ మద్యం, గుండాటలు అందుబాటులో ఉండటం తో ఘర్షణలు కూడా చోటు చేసు కున్నాయి. ఇక్కడ కొడిపంధాల వివాదాలు జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్ళటం తో ఒకానొక సమయం లో కొడిపంధాల బిరు నిలిపి వేయాలని హుకుం జారీ అయింది. కాగా వేగేశ్వరపురం గ్రామం లో జనసేన పార్టీకి చెందిన నాయకులు ఏర్పాటు చేసిన కోడి పంధాల బరి ని స్థానిక రాజకీయాల కారణంగా నిలిపివేయగా, జనసేన నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే టి.వి రామారావు బరి లో కూర్చుని రెండు రోజులు జరిపించారు. మూడవ రోజు పోలీసులు నిలిపివేశారు. ఎన్డీయే లోని మరో పార్టీ బిజెపి పెద్దేవం లో మరో బిరి ఏర్పాటు చేద్దామని చేసిన ప్రయత్నం కొనసాగలేదు. నాయకులు పార్టీల మధ్య సయోధ్య లేకపోవటం తో పోలీస్ లు ఇరకాటం పడ్డారు. మొత్తం మీద ఎప్పటి లానే అనేక ఆంక్షలు తరువాత సంక్రాంతి సంబరాలు షరా మాములే అంటూ వెలుగు జిలుగు లు మద్య సంక్రాంతి సంబరాలు ముగిసాయి.

# 78వ భారత సైన్య గౌరవార్ధం ఘన వేడుకలు ఆర్మీ డే ప్రాధాన్యతను వివరించిన - డా. షేక్ మహబూబ్ వలి



**మార్కాపురంజిల్లా జనవరి 15 నీలగిరి వార్తప్రతినిధి.**

మార్కాపురం పట్టణంలోని అమర్ జవాన్ స్తూపం వద్ద 78వ భారత సైనిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తనతోటి మాజీ సైనికులతో కలిసి పాల్గొని వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, భారత సైనిక దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. 1949 జనవరి 15న తొలిసారిగా బ్రిటిష్ అధికారుల నుంచి ఒక భారతీయునికి భారత సైన్యపు పగ్గాలు అప్పగించబడిన రోజే ఆర్మీ డే గా గుర్తించబడిందని తెలిపారు. ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యంగా ప్రారంభమైన భారత సైన్యం, తరువాత బ్రిటిష్ ఇండియన్ ఆర్మీగా మారిందని, ఫీల్డ్ మార్షల్ కె.ఎం.కరియప్ప అదే సంవత్సరమున స్వతంత్ర భారతదేశ తొలి భారతీయ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. భారత సైనికుల సేవలు, త్యాగాలు, దేశ భద్రత కోసం వారు చేసిన అమోఘమైన పోరాటాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు సైనికుల త్యాగ గాథలను తెలియజేయడానికే దేశవ్యాప్తంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రపంచంలోనే నాలుగవ అత్యంత బలమైన సైన్యంగా భారత సైన్యానికి గుర్తింపు ఉందని, ఈ రోజున గ్యాలంట్రీ అవార్డులు, సేవా పతకాలు ప్రదానం చేయడం ద్వారా వీర జవాన్లను సత్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కీర్తిశేషులు తోట రంగారావు 7వ వర్ధంతి

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం వైఎస్సార్సీపీ తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ తండ్రిగారైన కీర్తిశేషులు తోట రంగారావు 7వ వర్ధంతి సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు చేతులమీదుగా పెద్దలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు రంగారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి ఈ,వైఎస్ఆర్సిపి నాయకులు నల్లాకుల వేణుగోపాలకృష్ణ, కోడి రామకృష్ణ,వేము రామారావు,చముకూరి సత్యనారాయణ, యండపల్లి కృష్ణార్జునులు, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ,ఇంటి నాగేశ్వరరావు,బెజవాడ వీర్రాజు,చింత వెంకట స్వామి,ఇంటి వెంకటేశ్వరావు,కంకిపాటి రవి, నామన వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.





# జడ్పీ హెచ్ హై స్కూల్ మార్కాపురం 199495 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మార్కాపురం జిల్లా జనవరి 16 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం పట్టణంలోని జడ్పీ హెచ్ హై స్కూల్‌లో 19941995 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని స్మృతులను నెమరువేసుకున్నారు. విద్యార్థి దశలోని అనుభవాలు, గురువుల సేవలు, పాఠశాల ఇచ్చిన విలువలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ కలుసుకున్న సహపాఠులతో ఆత్మీయత, స్నేహబంధాలు మరింత బలపడ్డాయి. గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సమావేశం పాత జ్ఞాపకాలను తాజాకరించడంతో పాటు, కొత్త ఆశయాలకు దారితీసిన స్ఫూర్తిదాయక సందర్భంగా నిలిచింది.



# ముళ్ళపూడి ఇంట రాజకీయ ప్రముఖులు తో సంక్రాంతి సందడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి స్వంత గ్రామాల్లో నిర్వహించే సంక్రాంతి వేడుకల సందడి కై తాళ్లపూడి మండలంలానికి చెందిన అన్నదేవరపేట వాసి, పైడిమెట్ట నీటి సంఘం అధ్యక్షులు ముళ్లపూడి రామచంద్రం గృహానికి బంధువర్గాలతో పాటు నియోజకవర్గంలోని రాజకీయ ప్రముఖులు విచ్చేసి మూడు రోజుల పాటు సంక్రాంతి వేడుకలు సందడి చేశారు. భోగి రోజున భోగి మంటలు వేసి పిల్లా పాపలతో మహిళలు అంతా ఆనందంగా గడిపారు. సాంస్కృతి సాంప్రదాయాలు గుర్తు చేసేందుకు ఈ సందర్భంగా ముళ్ళపూడి రామచంద్రం మాట్లాడుతూ పిల్లలు అర్ధం అయ్యేలా సాంప్రదాయాలు గురించి గుర్తుకు తెచ్చేందుకే ఈ వేడుక అని, అల్లుళ్ల మనవలు, మనవరాండ్ర తో నే కాక స్థానిక బంధువులు తో పాటు, టిడిపి నాయకులు అల్లూరి విక్రమాదిత్య, జీవీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఇంతమంది కుటుంబ సభ్యులను పిలిచి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న ముళ్లపూడి రామచంద్రాన్ని ఈ సందర్భంగా అభినందించారు.



# వైజాగ్ షాపింగ్ మాల్‌లో మహిళ బ్యాగ్ చోరీ

**24 గంట్లోనే చోరీని ఛేదించిన పోలీసులు**

**విశాఖపట్నం,జనవరి16 నీలగిరి వార్త**

సంక్రాంతి పండుగ రోజున గాజువాకలో చోరీ జరిగింది. ఈ చోరీని 24 గంటల్లోనే గాజువాక క్రైమ్ పోలీసులు ఛేదించారు. సంక్రాంతి సందర్భంగా వైజాగ్ షాపింగ్ మాల్‌లో ఏ వస్తువైనా రూ.180కే అంటూ భారీ సేల్‌ను ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో ఓ మహిళ షాపింగ్ మాల్ లోపలికి వెళ్లే సమయంలో తన బ్యాగ్‌ను సెక్యూరిటీ వద్ద ఉంచింది. అయితే.. ఓ గుర్తు తెలియని వ్యక్తి తన బ్యాగ్‌తో పాటు సెక్యూరిటీ వద్ద ఉంచిన మరో బ్యాగ్‌నూ దొంగలించాడు. ఆ బ్యాగ్‌లో రూ.50 వేల నగదుతో పాటు 11 తులాల బంగారం ఉన్నట్టు గుర్తించిన సదరు వ్యక్తి.. దాన్ని తనతో పాటు తీసుకెళ్లిపోయాడు. తన బ్యాగ్ కనిపించకపోవడంతో వెంటనే ఆ మహిళ గాజువాక క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వైజాగ్ షాపింగ్ మాల్‌లో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఆ ఫుటేజీ ఆధారంగా నిందితుడు ఉపయోగించిన వాహనాన్ని ట్రాక్ చేశారు. ఒక్కరోజు వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేశారు పోలీసులు. దొంగలించిన బ్యాగ్‌ను శ్మశానవాటికలో దాచినట్లు విచారణలో తెలిపాడు నిందితుడు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు అలాగే ఉన్నట్లు గుర్తించారు.